http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 24 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## 11 రాష్టాలు విపరీత అప్పులు

- 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులు
- 12 రాష్ట్రాల్లో రెవెన్యే లోటు
- మిగులు ఆదాయంలో యూపీ టాప్
- రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ..
- రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్



## తెలంగాణలో ఆ 23 గ్రామాల్లో
# స్థానిక ఎన్నికలపై 'సుప్రీం' స్టే

- 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ
- దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు
- నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు
- తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దు

## పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి
# సమ్మక్క, సారలమ్మలు

- ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో ఏకీభవించారు పూజారులు, ఆదివాసీ సంఘాలు
- ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి.
- మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించింది
- వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం



**ములుగు**

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే మేడారం ఆలయ అభివృద్ధి ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ(మంగళవారం) మేడారంలో సమ్మక్క – సారక్క అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. అనంతరం మేడారం ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు అధికారులు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో ఏకీభవించారు పూజారులు, ఆదివాసీ సంఘాలు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లని చెప్పుకొచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటానని గుర్తుచేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎలాంటి లోటు - మిగతా3లో




## జీఎస్టీ సంస్కరణలు.. వేడుకల తొలిరోజు
## 80వేల కార్ల విక్రయాలు

- ఆటో మొబైల్ రంగానికి భారీగా ఊతమిచ్చాయి.
- నవరాత్రి వేడుకల ప్రారంభంతో దేశంలోని అన్ని కార్ల షోరూమ్‌లు వినియోగదారులతో కళకళలాడుతున్నాయి
- వినియోగదారుల రద్దీ పెరగడంతో పలు కంపెనీలు సోమవారం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపాయి.
- కేంద్రం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లు, ఎస్‌యూవీలపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే.

## విలవిలలాడుతున్న రూపాయి


- భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్ఠానికి
- ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది.
- మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొంది





## కాంగ్రెస్ ఎంపీ 'నెపోకిడ్' పోస్ట్

- రాహుల్ గాంధీ గురించేనంటూ భాజపా సెటైర్లు
- "2023లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్, 2025లో నేపాల్‌లో ప్రభుత్వాలు కూలిపోయాయి



## త్వరలో వందే భారత్ స్లీపర్..!

- రైల్వే మంత్రి క్లారిటీ
- ప్రస్తుతం ఒక రైలు దిల్లీలో సిద్ధంగా ఉంది
- మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుంది

## పేదలను దోచుకోవడానికి
# జీఎస్టీ తెచ్చారు

- జీఎస్టీ అంటే గబ్బర్ సింగ్ టాక్స్
- మంత్రి పొన్నం ప్రభాకర్
- 8 సంవత్సరాలుగా బీజేపీ ప్రజలను దోచుకుంది
- కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగింది
- జిఎస్టితో పేదలకు లబ్ది చేసినట్టు బీజేపీ నాయకులు బిల్డప్ ఇస్తున్నారు



**హైదరాబాద్**

పేదలను దోచుకోవడానికి జీఎస్టీ తెచ్చారని, జిఎస్టి అంటే గబ్బర్ సింగ్ టాక్స్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మంగళ వారం గాంధీ భవన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా బీజేపీ ప్రజలను దోచుకుందని,కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగిందని ఆరోపించారు.జిఎస్టి తో పేదలకు లబ్ది చేసినట్టు బీజేపీ నాయకులు బిల్డప్ ఇస్తున్నారుజిఎస్టి అంటే గబ్బర్ సింగ్ టాక్స్ అని మొదటి నుండి చెప్తున్నాంపేదలను దోచుకోవడానికి జిఎస్టి తెచ్చారుశవ పేటికలపై, పసి పిల్లల తినుబండారాలపై కూడా జిఎస్టి వేశారుజిఎస్టి ట్యాక్స్ తో ఏదైనా మంచిపని చేశారా..? అని ప్రశ్నించారు.ఆర్థిక సంక్షోభం నుండి తప్పించుకోవడానికే మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందితెలంగాణకు 7 వేల కోట్ల నష్టం వస్తోంది. దీన్ని పూడ్చే బాధ్యత కేంద్రానిదేతెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రి సంజయ్, కిషన్ రెడ్డి లు తెలంగాణకి - మిగతా3లో



## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- జోరుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభిస్తున్నది
- వర్షాలకు వరదలు పోటెత్తుతున్నాయి.
- వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి
- ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ

## కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?

- సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం
- డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధానంగా ఉపయోగించకూడదు
- క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోంది



http://www.agnidharanews.com అగ్నిధార

# 11 రాష్ట్రాలు విపరీత అప్పులు





**న్యూఢిల్లీ :** దేశంలో రెవెన్యూ మిగులు రాష్ట్రాలు, అలాగే రెవెన్యూ లోటు రాష్ట్రాలపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. కాగ్ ఆడిట్ ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండగా, రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. మార్చి 2023 నాటికి దేశంలోని 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులులో ఉండగా, మిగిలిన 12 రాష్ట్రాలు మాత్రం రెవెన్యూ లోటులో ఉన్నాయని కాగ్ ప్రకటించింది. రెవెన్యూ మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ రూ. 37 వేల 263 కోట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. గుజరాత్, ఒడిశా తదితర రాష్ట్రాలు తరువాత స్థానాల్లో ఉన్నాయి. అంటే 16 రాష్ట్రాల్లో మాత్రమే వ్యయానికి మించిన ఆదాయం సమకూరింది.

పదేళ్లలో దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగింది. రాబోయే ఐదేళ్లలో మూడోస్థానంలో నిలవడమే తమ లక్ష్యం అని బీజేపీ నేతలు పదే పదే చెప్పుకుంటున్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలోనూ దీనిని ప్రధానంగా పేర్కొన్నారు. 5 స్థానానికి వచ్చింది నిజమే కానీ, మూడోస్థానం అంత ఈజీ కాదు. ఇక ఆర్థికంగా ఎదిగినా.. అప్పుల్లో కూడా గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. కాగ్ తాజా నివేదిక ప్రకారం, 2013?14 నుంచి 2022?23 వరకు 28 రాష్ట్రాల మొత్తం ప్రభుత్వ రుణం 17.57 లక్షల కోట్ల నుండి 59.60 లక్షల కోట్లకు చేరింది, అంటే 3.3 రెట్లు పెరిగింది. ఈ పరిణామం రాష్ట్రాల ఆర్థిక ఉత్పాదకతను బలహీనపరుస్తూ, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో రుణ శాతం 16.66 నుంచి 23 శాతానికి పెరిగింది. ఇది దేశ జీడీపీలో 22.17 శాతానికి సమానమైన 268.9 లక్షల కోట్ల భారాన్ని సృష్టించింది. ఈ ట్రెండ్ ఆర్థిక వృద్ధి మూలాలను దెబ్బతీస్తూ, భవిష్యత్ పెట్టుబడులకు అడ్డంకిగా మారుతోంది.రుణ స్థాయిలు రాష్ట్రాల మధ్య విస్తృతంగా మారుతున్నాయి. 2023 చివరి నాటికి, పంజాబ్ 40.35 శాతం జీఎస్‌డీపీతో అత్యధికం, నాగాలాండ్ 37.15 శాతం, పశ్చిమ బెంగాల్ 33.70 శాతంతో వచ్చాయి. ఇక బీజేపీ పాలిత గుజరాత్ 16.37 శాతం, మహారాష్ట్ర 14.64 శాతం రుణాలు నమోదయ్యాయి, అయితే ఒడిశా 8.45 శాతంతో తక్కువ రుణాలు తీసుకుంది. మొత్తంగా, ఎనిమిది రాష్ట్రాలు 30 శాతం మించిన రుణాలతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ వైవిధ్యం పాలనా విధానాలు, ఆదాయ వనరుల పంపిణీలోని అసమానతలను ప్రతిబింబిస్తుంది.ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళ, బీహార్, తమిళనాడు సహా 11 రాష్ట్రాలు 2023లో ఆర్థిక నిబంధనలు ఉల్లంఘించి రోజువారీ ఖర్చులకు కూడా రుణాలు సేకరించాయి. రుణాలు పెట్టుబడులకు మాత్రమే పరిమితం కావాలి, కానీ ఈ రాష్ట్రాలు బాండ్లు, ట్రెజరీ బిల్లులు, బ్యాంకు రుణాలు, ఆర్‌బీఐ వేయ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఎల్ఐసీ, నాబార్డ్ వంటి మార్గాల ద్వారా దీన్ని చేశాయి. ఇది రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించాయి. దీర్ఘకాలిక స్థిరత్వానికి ముప్పుగా మారింది.కాగ్ నివేదిక మోడీ పాలనా దశలో రాష్ట్రాల రుణాల భారాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఆర్థిక సమతుల్యత లోపాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలు కేంద్ర?రాష్ట్ర సంబంధాల్లోని ఒత్తిడిని, ఆదాయ పంపిణీలోని సమస్యలను గుర్తుచేస్తాయి. రుణ నిర్వహణపై దృష్టి సారించకపోతే, దేశ ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంది. యూపీ తొలి స్థానంలో ఉండగా, గుజరాత్ రూ. 19 వేల 865 కోట్లు, ఒడిశా రూ. 19 వేల 456 కోట్లు, ఝూర్ఖండ్ రూ. 13 వేల 564 కోట్లు, కర్ణాటక రూ. 13 వేల 494 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 5లో నిలిచాయి. ఛత్తీస్‌గఢ్ రూ.8,592 కోట్లుతో 6వ స్థానం, తెలంగాణ రూ. 5,944 కోట్ల రెవెన్యూ మిగులుతో 7వ స్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ రూ.5,310 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.4,091 కోట్లు, గోవా రూ.2,399 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 10లో ఉన్నాయి.ఇదే సమయంలో 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉందని కాగ్ పేర్కొంది. ఆ రెవెన్యూ లోటు మొత్తం రూ. 2,22,648 కోట్లుగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉంది. 2022-23లో రాష్ట్రాల రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు 14వ ఆర్థిక సంఘం రూ. 86,201 కోట్లు విడుదల చేసింది. ఇది మొత్తం లోటులో 39 శాతంగా ఉంది. బిహార్, కేరళ, మేఘాలయ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రెవెన్యూ వ్యయంపై 90 నుండి 100 శాతం వరకు రాబడి అందుకున్నాయి. 2022-23లో రెవెన్యూ లోటు గ్రాంట్లు, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తం గ్రాంట్లలో 50 శాతంగా ఉన్నాయి. రాజస్థాన్, అస్సాం, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రెవెన్యూ ఆదాయం 80 నుండి 90 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ లలో రెవెన్యూ ఆదాయం 75 నుంచి 80 శాతం వరకు ఉంది. అత్యధికంగా రెవెన్యూ లోటు పశ్చిమ బెంగాల్ (15.76 శాతం) కలిగి ఉంది, తరువాత స్థానాల్లో కేరళ 15.28 శాతం, ఆంధ్రప్రదేశ్ 12.24 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 10.88 శాతం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. 10 రాష్ట్రాలు ఆర్థిక సంఘం మొత్తం గ్రాంట్లలో 94 శాతం పొందాయి. ఆరోగ్య, పంచాయతీ రాజ్, పట్టణ సంస్థలు, విపత్తు ప్రతిస్పందన నిధి వంటి విభాగాలకు రెవెన్యూ లోటు గ్రాంటు నుండి మంజూరు చేసిన మొత్తం రూ. 1,72,849 కోట్లు. 50 శాతం రెవెన్యూ గ్రాంట్ ఉండగా, అధికంగా పంచాయతీ రాజ్ శాఖకు 26 శాతం, పట్టణ స్థానిక సంస్థలకు 11 శాతం, విపత్తు నిధికి 10 శాతం గ్రాంటును కేంద్ర ప్రభుత్వం అందించింది.

# బెంగళూరులో డిపాజిట్ భారం

**బెంగళూరు :** భారతదేశ ఐటీ రాజధానిగా పేరొందిన బెంగళూరు, సిలికాన్ సిటీగా ఖ్యాతి గడించింది. ఇక్కడి ఇంటి అద్దెలు సామాన్యులకు ఆర్థిక భారంగా మారుతున్నాయి. జీతంలో అత్యధికంగా ఇంటి అద్దెకే చెల్లించాల్సి వస్తోంది. అడ్వాన్స్ డిపాజిట్ డిమాండ్‌లు జనసామాన్యాన్ని, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులను కలవరపెడుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ అంశంపై తీవ్ర చర్చ జరుగుతోందిఇటీవల రెడిట్‌లో ఓ వినియోగదారు బెంగళూరులోని పణత్తూరు ప్రాంతంలో ఒక ఫ్లాట్‌కు నెలకు రూ.70 వేల అద్దె, రూ.5 లక్షల డిపాజిట్ అడుగుతున్నారని పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ ఐటీ ఉద్యోగులు, స్థానికుల మధ్య భారీ చర్చకు దారితీసింది. ట్రాఫిక్ సమస్యలు, వర్షంతో నీటితో నిండిపోయే రోడ్ల మధ్య ఇంత భారీ అద్దె డిమాండ్ చేయడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరు 'ఇంత అద్దె భారం ఉంటే జీవనం ఎలా సాగించగలం?' అని ప్రశ్నించగా, మరొకరు చమత్కారంగా 'కార్యాలయానికి దగ్గరగా ఉంటే చిన్న గదికైనా భారీ అద్దె చెల్లిస్తారు, కానీ ట్రాఫిక్‌లో చిక్కుకుంటారు' అని వ్యాఖ్యానించారు. ఇక పణత్తూరులో సగటు అద్దె రూ.41 వేలు ఉండగా, రూ.70 వేల అని పేర్కొనడంపై స్థానికులు అభ్యంతరం తెలుపుతున్నారు.



అద్దెల పెరుగుదలకు కారణాలు

బెంగళూరులో ఇంటి అద్దెలు గతంలో ముంబై, ఢిల్లీలతో పోలిస్తే సాపేక్షంగా తక్కువగా ఉండేవి. అయితే, కొవిడ్?19 మహమ్మారి తర్వాత పరిస్థితులు గణనీయంగా మారాయి. ఈ అద్దెల పెరుగుదలకు కొన్ని కీలక కారణాలు ఉన్నాయి.

? కోవిడ్ తర్వాత ఐటీ సంస్థలు కార్యాలయాలకు తిరిగి రావాలని ఉద్యోగులను కోరడంతో, బెంగళూరుకు తిరిగి వచ్చే ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఇది గృహాల డిమాండ్‌ను పెంచింది.

? ఇళ్ల నిర్మాణం తగ్గడంతో సరఫరా డిమాండ్‌కు సరిపడటం లేదు, ఫలితంగా అద్దెలు పెరిగాయి.

? రద్దీగా ఉండే రోడ్లు, ట్రాఫిక్ సమస్యల కారణంగా ఉద్యోగులు కార్యాలయాలకు సమీపంలో ఉండేందుకు ఎక్కువ అద్దెలు చెల్లించడానికి సిద్ధపడుతున్నారు.

? స్థానికుల అభిప్రాయం ప్రకారం, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అద్దెలు పెరుగుతాయని, ఇది సహజమైన ఆర్థిక ఒడిదుడుకుల ఫలితమని చెబుతున్నారు.

మల్లేశ్వరం వంటి ప్రాంతాల్లో ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లకు రూ.లక్షకు పైగా అద్దె ఉండగా, 11 నెలల డిపాజిట్ వసూలు సాధారణమైంది. ఇంటిని ఖాళీ చేసేటప్పుడు రిపేర్, పెయింటింగ్ ఖర్చుల పేరుతో డిపాజిట్‌లోంచి ఒక నెల అద్దె మొత్తాన్ని కోతపెట్టడం సర్వసాధారణంగా మారింది. ఇది అద్దెదారులకు అదనపు ఆర్థిక భారంగా పరిణమిస్తోంది. బెంగళూరు ఐటీ రాజధానిగా ఉండటం వల్ల ఆర్థిక అవకాశాలు ఎన్నో అందిస్తున్నప్పటికీ, ఇంటి అద్దెల భారం సామాన్యులకు, ఐటీ ఉద్యోగులకు సవాలుగా మారింది. సోషల్ మీడియా చర్చలు ఈ సమస్య యొక్క తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి.

# కాంగ్రెస్ ఎంపీ 'నెపోకిడ్' పోస్ట్

**ఇంటర్నెట్‌డెస్క్:** శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ చవిచూసిన రాజకీయ అస్థిరతలపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ చేసిన పోస్టు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆయన రాహుల్ గాంధీని ఉద్దేశించే పోస్టు పెట్టారని భాజపా సెటైర్ వేయగా.. కొంతమంది వ్యక్తుల ఆలోచనాశక్తిని పెంచాలని తాను కోరుకుంటున్నట్లు తివారీ కౌంటర్ ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? "2023లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్, 2025లో నేపాల్‌లో ప్రభుత్వాలు కూలిపోయాయి. ఇప్పుడు ఫిలిప్పైన్స్‌లో ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌కు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ప్రత్యేక అధికారాలు జెన్-ఎక్స్, వై, జీకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కావు" అని నెపోకిడ్స్ హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అలాగే సవాళ్లు ఎదుర్కొంటున్న రాజవంశాల గురించి ప్రస్తావించారు. ఈ పోస్టుపై భాజపా వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. "కాంగ్రెస్ సీనియర్ నేత,



అసమ్మతి గ్రూపు జీ-23 సభ్యుడైన మనీశ్ తివారీ.. భారత రాజకీయాల్లో తిరుగులేని నెపోకిడ్ రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకున్నారు. జెన్-జీ సంగతి పక్కనపెడితే.. పార్టీ సీనియర్ నేతలే రాహుల్ అనుసరిస్తోన్న తిరోగమన రాజకీయాల పట్ల విసిగిపోయారు" అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్గతంగానే వ్యతిరేకత ఉందనే అర్థంలో రాసుకొచ్చారు.

**ప్రజాధనం.. మీ నేత విగ్రహాలకా?: సుప్రీంకోర్టు**

దీనిపై తివారీ కౌంటర్ ఇచ్చారు. "కొంతమంది ఆలోచనా శక్తి పెరగాలని నేను ఆ దేవుడిని కోరుకుంటున్నాను. దక్షిణ, తూర్పు ఆసియాలో జరుగుతున్న పరిణామాలు జాతీయ భద్రతా ప్రభావాలను కలిగి ఉన్నాయి. అవి ఎందుకు జరుగుతున్నాయో సరైన కోణంలో అర్థం చేసుకోవాలి" అని సూచించారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్‌కు సమర్థ నాయకత్వం కావాలని, సంస్థాగతంగా పునర్నిర్మాణం జరగాలని కొందరు సీనియర్ నేతలు పార్టీని బహిరంగంగానే విమర్శించిన సంగతి తెలిసిందే. ఆ నేతల గ్రూపును జీ-23గా పిలుస్తున్నారు.

## జీఎస్టీ సంస్కరణలు..
## వేడుకల తొలిరోజు 80వేల కార్ల విక్రయాలు




**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చింది. నవరాత్రి (ఈ నెల 22న) వేడుకల తొలిరోజున అమలులోకి రాగా.. ఆటో మొబైల్ రంగానికి భారీగా ఊతమిచ్చాయి. ఓ వైపు జీఎస్టీ సంస్కరణలు.. మరో వైపు నవరాత్రి వేడుకల ప్రారంభంతో దేశంలోని అన్ని కార్ల షోరూమ్‌లు వినియోగదారులతో కళకళలాడుతున్నాయి. వినియోగదారుల రద్దీ పెరగడంతో పలు కంపెనీలు సోమవారం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపాయి. కేంద్రం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లు, ఎస్‌యూవీలపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. ఇది కొనుగోలుదారులను ఆకర్షించింది. భారత్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సోమవారం మాత్రమే 80వేల కంటే ఎక్కువగా ఎక్వైరీస్ రాగా.. దాదాపు 30వేల వాహనాలను డెలివరీ చేసింది. ఇక హ్యూందాయ్ సైతం 11వేల యూనిట్లు విక్రయించింది. కంపెనీలు జీఎస్టీ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందిస్తుండడంతో వినియోగదారులు కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.మారుతి, హ్యూందాయ్ తదితర అనేక కంపెనీలు జీఎస్టీ తగ్గింపునకు తోడు అదనంగా డిస్కౌంట్స్‌ను ఇస్తున్నాయి. మారుతి వాహనాలపై రూ.1.29లక్షల వరకు భారీ డిస్కౌంట్స్ ఇస్తున్నది. మారుతి ఎస్-ప్రెస్సో కారు ధర రూ.1.29 లక్షలు తగ్గించి ప్రస్తుతం రూ.3.50 లక్షల ప్రారంభ ధరకు అమ్ముతున్నారు. మహీంద్రా బొలెరో, బొలెరో నియో రూ.2.56 లక్షల వరకు తగ్గాయి. టాటా పంచ్, కియా సైరోస్ కూడా రూ.1.6 లక్షల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది. ఈ పండుగ సీజన్ ఆటోమొబైల్ కంపెనీలకు కీలక సమయం. ఎందుకంటే ఇది వారి వార్షిక అమ్మకాలు ఈ సమయంలో గణనీయంగా ఉంటాయి. గత కొన్ని నెలలుగా భారత ప్రయాణీకుల వాహన పరిశ్రమ బలహీనమైన అమ్మకాలతో ఇబ్బంది పడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో అమ్మకాలు దాదాపుగా స్థిరంగా ఉన్నాయి. సంవత్సరం వారీగా వృద్ధి మొదట్లో 1-4శాతం ఉంటుందని అంచనా వేసింది. అయితే, జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో ఈ వృద్ధి రేటు 5నుంచి7శాతానికి చేరుకుంటుందని అంచనా. ఎస్అండ్‌పీ గ్లోబల్ మొబిలిటీ కూడా 2026కి భారతదేశంలో ప్రయాణీకుల వాహన పరిశ్రమకు దాని వృద్ధి అంచనాను 4.1శాతం నుంచి 8.5శాతానికి పెంచింది. ఆటోమొబైల్ రంగం త్వరలో మాంద్యం నుంచి బయటపడే అవకాశం ఉందని అంచనా వేసింది.

## విలవిలలాడుతున్న రూపాయి



**ముంబై :** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్ఠానికి పడిపోయింది. మంగళవారం ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది. సోమవారం నాటి ముగింపు 88.32తో పోలిస్తే ఈ పతనం నమోదైంది. ఇది రూపాయికి ఆల్ టైమ్ రికార్డు కనిష్ఠ స్థాయి.విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకొని, భారీగా డాలర్లను కొనుగోలు చేయడమే రూపాయి పతనానికి తక్షణ కారణంగా కనిపిస్తోంది. సోమవారం ఒక్కరోజే ఎఫ్‌పీఐలు రూ. 2,900 కోట్ల విలువైన షేర్లను విక్రయించారని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వైజర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలీ తెలిపారు. దీంతో మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొందని ఆయన వివరించారు.దీనికి తోడు, భారత వస్తువులపై అమెరికా సుంకాలు పెంచడం, హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం వంటి అంశాలు కూడా రూపాయిపై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని నిపుణులు అంటున్నారు. మార్కెట్‌లో డాలర్ల సరఫరాదారుగా భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) ఉన్నప్పటికీ, కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి నేరుగా జోక్యం చేసుకోవడం పరిమితంగానే ఉందని భన్సాలీ పేర్కొన్నారు. ఈ వారం కొన్ని ఐపీవోల ద్వారా రూ. 7,500 కోట్లు మార్కెట్‌లోకి వచ్చినప్పటికీ, డాలర్ల కొనుగోళ్ల ముందు ఆ మొత్తం సరిపోలేదని ఆయన తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య విధాన అనిశ్చితి, రిస్క్ తీసుకోవడానికి ఇన్వెస్టర్లు వెనుకాడటం కూడా రూపాయి పతనానికి దోహదపడింది. అయితే, అక్టోబర్ 19న జరిగే సమావేశంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించే అవకాశం ఉందని షిన్హాన్ బ్యాంక్ ఇండియా ట్రెజరీ హెడ్ కునాల్ సోధానీ అంచనా వేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ ఆరంభంలో డాలర్‌తో రూపాయి 88.44 వద్ద ముగిసి, అప్పటి రికార్డు కనిష్ఠాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును కూడా అధిగమించి మరింత బలహీనపడింది.

## త్వరలో వందే భారత్ స్లీపర్..!

**ఇంటర్నెట్ డెస్క్:** వందే భారత్ స్లీపర్ సర్వీసులకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఒక రైలు దిల్లీలో సిద్ధంగా ఉందని, మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుందన్నారు. అది వచ్చిన వెంటనే రెండు కలిపి ప్రారంభిస్తామన్నారు. దిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. రైల్వే శాఖ గత పదేళ్లలో చేపట్టిన పలు కీలక ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు. ఇక వందే భారత్ స్లీపర్ విషయానికొస్తే.. రెగ్యులర్ సర్వీసులు కొనసాగించాలంటే కనీసం రెండు రైళ్లు అవసరమని, అందుకే మరో దానికోసం వేచి చూస్తున్నామన్నారు. ఆ తర్వాతే ఏ మార్గంలో నడపాలనేది నిర్ణయిస్తామన్నారు. అయితే, బిహార్‌లో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు దిల్లీ నుంచి పట్నా మధ్య ప్రారంభించే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

## కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?



**ఇంటర్నెట్‌డెస్క్:** కోర్టులు డబ్బులు రికవరీ చేసే ఏజెంట్లు కాదని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం వ్యక్తంచేసింది.

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ కేసును విచారిస్తూ ఈవిధంగా స్పందించింది. డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధనంగా ఉపయోగించకూడదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆ వివాదంలో కిడ్నాప్ అభియోగాలు మోపడంపై ఆందోళన వ్యక్తంచేసింది. క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించింది. జస్టిస్ డెలివరీ సిస్టమ్‌కు ఈ కేసు తీవ్ర ముప్పు అని పేర్కొంది. "బకాయిల మొత్తాన్ని వసూలుచేయడానికి కోర్టులేమీ రికవరీ ఏజెంట్లు కావు. న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమతించబోం" అని తేల్చిచెప్పింది. అరెస్టులు చేసే ముందు తమవద్దకు వచ్చిన కేసు క్రిమినలా..?సివిలా..? అని పోలీసులు సరిగా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి కేసులు పోలీసుల్ని క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తాయని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ అంగీకరించారు. కొన్ని సందర్భాల్లో అలాంటి గందరగోళం ఉంటుందన్న సుప్రీం ధర్మాసనం.. సివిల్ వివాదాల్లో వేధింపుల సాధనంగా క్రిమినల్ చట్టాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు తెలివిగా వ్యవహరించాలని సూచించింది.

# పేదలను దోచుకోవడానికి జీఎస్టీ తెచ్చారు

-మొదటిపేజీ తరువాయి

వస్తున్న నష్టాన్ని ఎలా పుడుస్తారో చెప్పాలికేంద్రం పెద్దన్న పాత్ర పోషించి అండగా ఉండాలిగుజరాత్ , ఏపీ, బీహార్ లాంటి రాష్ట్రాలను తప్పాజిఎస్టి తెచ్చి పేదల నడ్డి విరిచింది మీరే... ఇప్పుడు తగ్గించింది మీరేజీఎస్టీ తగ్గింపు అంత ఎన్నికల డ్రామా.. ఇంకా జీఎస్టీ ఫలాలు పేదోడి కి అందలేదుజీఎస్టీ స్లాబుల పేరుతో ప్రతి వస్తువు మీద అదనపు పన్నులు వేసి పేదలు మోయలేని భారాన్ని చేశారు.జీఎస్టీ వచ్చి 8 సంవత్సరాలు అయింది.. 8 సంవత్సరాల తర్వాత ప్రజలకు ఇన్ని వేల కోట్లు ఆదా అవుతున్నాయని చెబుతున్నారు.. అంటే 8 సంవత్సరాలు మీరు ప్రజల రక్తం పీల్చుకు తిన్నట్టే కదా..మా నాయకుడు రాహుల్ గాంధీ మొదటి నుండి చెబుతున్నారు.. ఇది జిఎస్టి కాదు గబ్బర్ సింగ్ ట్యాక్స్ అనిఇది సహేతుకంగా లేదు.. స్లాబులు కాదు రేట్లు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.. కాని కేంద్ర ప్రభుత్వ మాత్రం పెడచెవిన పెట్టిందిమీరు తెచ్చిన జీఎస్టీ లో 18,24 శాతలలో ప్రజలు అధికంగా వినియోగించే వస్తువులు చేర్చారు..పది సంవత్సరాలపాటు జీఎస్టీ రూపంలో దోచుకున్నారుగడిచిన ఆరు మాసాల కాలంలో 22 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన స్వయంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల విశాఖపట్నంలో మాట్లాడారు.. దీనిని బట్టి జీఎస్టీ రూపంలో పిండేసి ఇప్పుడు వెన్నపూసినట్లుగా 5,18 శాతం మాత్రమే పరిమితం చేస్తున్నట్లు చెప్తున్నారుజీఎస్టీ తో నిత్యవసర వస్తువుల ధరలు డబుల్ అయ్యాయి10 రూపాయలు ఉన్న ఉప్పు పాకెట్ 20 రూపాయలు అయింది..60 రూపాయలు ఉన్న కందిపప్పు 160 రూపాయలు అయింది..70 రూపాయలు ఉన్న ఆయిల్ పాకెట్ 160 రూపాయలు అయింది..మీరు వేసిన జీఎస్టీ రొట్టెలు తినే పేదవాడి మీద ఎక్కువ జీఎస్టీ లగ్జరీ వస్తువుల మీద మాత్రం తక్కువ జీఎస్టీ ఉండేది.. ఫైవ్ స్టార్ హోటల్లో ఫుడ్ కి తక్కువ జీఎస్టీ వేస్తే చిన్న హోటల్లో కప్పు టీ కి మాత్రం ఎక్కువ జీఎస్టీ వేసి దోచుకున్నారుపెట్రోల్ ,డీజిల్ జీఎస్టీ లో చేర్చాలని తద్వారా పన్ను రేటు తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందని చాలా రాష్ట్రాలు విజ్ఞప్తి చేశాయి.. ఇప్పటి వరకు పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేలేదుమీరు శవ పేటికలకు కూడా జీఎస్టీ వేసారు శవాలను దహనం చేసే సమయంలో చెల్లించే సొమ్ముపై జీఎస్టీ తీసేయాలని విజ్ఞప్తి చేశారుఇప్పుడు మీరు తగ్గించిన జీఎస్టీ ఫలాలు పేదోడి కి ఎంత వరకు అందుతాయో చూడాలన్నారు. నిన్న తగ్గిన జీఎస్టీ అమలులోకి వచ్చిన పాత ధరలే తీసుకున్నట్లు వార్తలు చూసాంఇన్ని సంవత్సరాల తరువాత ఎన్నికలు వస్తున్నాయని రియలైజ్ అయి జీఎస్టీ తగ్గిస్తున్నట్లు నిర్ణయం తీసుకుందికేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలి ఒక చేతితో ఇచ్చి మరొక చేతితో తీసుకునట్లు ఉందిజీఎస్టీ కౌన్సిల్ ను ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పాటు చేయాలి...కేంద్ర ప్రభుత్వం ది పెత్తనం ఉందితెలంగాణ రాష్ట్రం కొత్త జిఎస్టి వల్ల ప్రతి సంవత్సరం 7000 కోట్ల రూపాయలు నష్టపోతుందిరాష్ట్రాలు నష్టపోతున్న దానిని కేంద్ర ప్రభుత్వమే భరించాలి.. జీఎస్టీ తగ్గించి కేంద్ర ప్రభుత్వం మీ చావు మీరు చావండి అన్న విధంగా వ్యవహరిస్తున్నారుసంక్షేమం మొత్తం రాష్ట్రాల మీద రుద్దుతున్నారు.. కేంద్ర ప్రభుత్వ మాత్రం సెస్ ల పేరుతో దండుకుంటున్నారు జీఎస్టీ తీసుకొచ్చినప్పుడు 10 సంవత్స రాల పాటు రాష్ట్రాల నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది అని చెప్పారు.. కానీ పూర్తిస్థాయిలో భర్తీ చేయలేదుఇప్పుడు తెలంగాణ రాష్ట్రం నష్టపోతున్న 7 వేల కోట్ల రూపాయల పై మాకు ఎంత ఇస్తారు ప్రామిస్ చేయాలిరాష్ట్రాలు నష్టపోతున్న దానిపై తెలంగాణలోని కేంద్ర మంత్రుల కిషన్ రెడ్డి ,బండి సంజయ్ లు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడించాలి..మీరు కేంద్రం నుండి స్పష్టత ఇవ్వాలని పొన్నం ప్రబాకర్ స్డిమాండ్ చేసారు.

# రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్ : తెలంగాణలో ఇప్పటికే వర్షాలు దంచికొడుతున్నాయి. జోరుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభిస్తున్నది. వర్షాలకు వదరలు పోటెత్తుతున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల ఐదురోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్–ఉత్తర ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతుందని తెలిపింది. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 7.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీర ప్రాంతాలు, ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఒడిశా వరకు ద్రోణి కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్లు, 3.1 కిలోమీటర్ల వరకు కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26న ఏపీ తీరాన్ని ఆనుకొని వాయువ్య, పశ్చిమ–మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. 27న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో తెలంగాణలో అతిభారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం వికారాబాద్,



సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది.గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని అంచనా వేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది.

# ఊరిస్తున్న పదవులు...ఇంకెన్నాళ్లు

హైదరాబాద్ : ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులు, కాంగ్రెస్ పార్టీ పదవులు ఆశావహులను ఊరిస్తూనే ఉన్నాయి. త్వరలోనే పదవుల పంపకం అంటూ అటు ప్రభుత్వం, ఇటు పార్టీ అధిష్ఠాన పెద్దలు ప్రకటనచేయడం. ఆ తర్వాత మరచిపోవడం పరిపాటిగా మారిందని ఆశావహులు తీవ్రంగా నిరుత్సాహపడు తున్నారు. పదేళ్లుగా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటం చేయడం.. అధికారంలోకి వచ్చాక నాయకుల చుట్టూ తిరగడం, కలిసిన వారికల్లా దండాలు పెట్టి అలసిపోయే స్థితికి వచ్చామని ఆవేదన చెందుతున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు పూర్తి కావస్తుంది. గతేడాది మార్చి నెలలో మొదటి విడతలో ఒకేసారి 37 మందిని కార్పొరేషన్ చైర్మన్లుగా రెండేళ్ల పదవీ కాలానికి నియమించారు. తర్వాత రైతు, విద్యా, బీసీ, మహిళా కమిషన్ తదితర పోస్టులను కూడా భర్తీ చేశారు. ఇంకా రాష్ట్ర స్థాయిలో 30 నుంచి 40 వరకు వివిధ కార్పొరేషన్ చైర్మన్లతో పాటు జిల్లాల పరిధిలో కూడా చైర్మన్లు, డైరెక్టర్ల పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.ఇంకా భర్తీ చేయాల్సిన కార్పొరేషన్లలో ప్రధానంగా సివిల్ సప్లయ్, ఆర్టీసీ, మూసీ రివర్ ఫ్రంట్, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బేవరేజేస్, గొర్లు, మేకల పెంపకం దారుల కార్పొరేషన్, టీజీఐడీసీ, హెచ్‌ఎండీఏ, హౌసింగ్ బోర్డు, గ్రామీ ణ నీటి సరఫరా, పట్టణాభివృద్ధితో పాటు కులవృత్తుల కార్పొరేషన్లు, గీత, రజక, వడ్డెర, పద్మశాలి, గొల్ల కురుమ, మాదిగ, మాల, రెడ్డి, బ్రాహ్మణ, మున్నూరు కాపు, లంబాడ, ఆదివాసీలతో పాటు ఇతర బీసీ కులాలు, ఎంబీసీ, వివిధ కులాల ఫెడరేషన్లకు చైర్మన్లు, సభ్యులను నియమించాల్సి ఉంది.వీటితో పాటు జిల్లాల స్థాయిలో గ్రాంథాలయం, బాలల



హక్కుల కమిషన్ లాంటి పదవులు కూడా ఖాళీగానే ఉన్నాయి. అయితే, మొదటి విడతలో భర్తీ చేసిన చైర్మన్ పదవీ కాలం ఏడాదిన్నర కావస్తుంది. మరో ఆరు నెలల్లో కొందరి పదవీ కాలం ముగుస్తుంది. ప్రభు త్వం ఏర్పడిన మొదట్లోనే అన్ని పోస్టులను భర్తీ చేసుంటే రెండో విడతలో అదనంగా వందలాది మందికి అవకాశం కల్పించడానికి వీలుండేదన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. త్వరలోనే ఎస్సీ కమిషన్ పదవీ కాలం కూడా పూర్తి కావస్తోంది.ఇక పార్టీ పదవుల భర్తీలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ నియామకం జరిగి ఏడాది పూర్తయింది. అయినా, పీసీసీ కార్యవర్గం మాత్రం పూర్తిగా నియమించుకోలేని పరిస్థితి. అంతే కాకుండా జిల్లా కాంగ్రెస్, మండల, బ్లాక్ కమిటీలను కూడా కొత్తవారిని నియమించాల్సి ఉంది. పార్టీ పదవులు ఆశించే వారి సంఖ్య భారీగానే ఉంది. కాగా, మూడు నెలల క్రితం 27మందిని టీ పీసీసీ ఉపాధ్యక్షులుగా, 69 మందిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే.ఇంకా పీసీసీ అధికార ప్రతినిధులు, పీసీసీ కార్యదర్శులు, ఆర్గనైజర్, ప్రచార కార్యదర్శులు, పార్టీ కార్యవర్గ సభ్యులతో పార్టీ అనుబంధ సంఘాలకు రాష్ట్ర కమిటీలు, జిల్లా స్థాయి లో నియమించాల్సి ఉంది. వీటితో పాటు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్, ప్రచార కమిటీ చైర్మన్ పోస్టుల్లో కొత్త వారికి అవకాశం ఉంటుందని చర్చ జరుగుతోంది. వర్కింగ్ పోస్టుల కోసం ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు సీనియర్లు పోటీ పడుతున్నారు. దీంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల భర్తీ మరింత ఆలస్యమవుతోందని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వ హిస్తే వేలాది మందికి పోటీ చేసే అవకాశం వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ పాలక వర్గాలు ఖాళీగానే ఉన్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే 12 వేల మందికి పైగా సర్పంచ్‌లు, ఇక వార్డుల సభ్యులుగా దాదాపు లక్షకు మందికి పైగా పోటీ చేసే అవకాశం కల్పించవచ్చనే చర్చ జరుగుతోంది.ఇక వేల సంఖ్యలో ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్స్, వందల సంఖ్య లో జెడ్పీటీసీలుగా పోటీ చేసే అవకాశం వస్తుంది. పార్టీ పదవులు, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయడం వల్ల వచ్చే అన్ని ఎన్నికలకు పార్టీ కేడర్ ఉత్సాహంగా పని చేయడానికి ఆస్కారం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, పదవుల పంపకం విషయంలో అటు ప్రభుత్వం, ఇటు పార్టీ పరంగా ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

## 77కోవర్ట్ ఆపరేషన్ లో భాగమే మావోయిస్ట్ కేంద్రకమిటీ సభ్యుల హత్య

సిపిఐ ( ఎమ్ ఎల్) సిపి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్

హైదరాబాద్ సెప్టెంబర్ 23

సిపిఐ ( ఎమ్ ఎల్) మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యులు సత్యనారాయణరెడ్డి,రామచంద్ర రెడ్డి లను ముదస్తుగానే. తమ అధీనంలో ఉంచుకొని చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపి ఎన్కౌంటర్ కత అల్లుతున్నారని మల్లేపల్లి ప్రభాకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు కేంద్ర కమిటీ సభ్యులకు మూడంచెల భద్రతా రక్షణ మిలిషియా సభ్యులు ఉంటారని అలాంటి భద్రత సిబంది ఎవరు మరణించకుండా కేవలం ఇద్దరు కేనీ ద్ర కమిటీ సభ్యులే ఈ ఎన్కౌంటర్ లో మరణించారని పోలీసులు ప్రకటించడం పూర్తిగా బూటకమే, ఇందులో అనేక విషయాలు అనుమలకు చేకూరుస్తున్నాయి కావున ఇట్టి విషయమై రిటైడ్ జడ్జి చేత విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ( ఎమ్ ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.గత21 నెలలుగా దండకారణ్యం పూర్తిగా పోలీస్ బూట్లు, తుపాకీ మోతలతో ,బూటకపు ఎన్కౌంటర్ లతో తెల్లారుతుంది ,ఆదివాసీలపై యుద్ధం,ఆపాలని మావోయిస్టు లతో చర్చలు జరుపాలని కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ లకు అనేక,హక్కుల సంఘాలు మొర పెట్టుకున్న మీతో మాట్లాడే అవకాశం లేదు అనే విధంగా మోడీ,అమిత్ షా నియంతల పాలనను కొనసాగిస్తున్నారు త్వరలో ప్రజా తిరుగు బాటు తప్పదని హెచ్చరించారు.

## పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు

-మొదటిపేజీ తరువాయి

పాట్లు రాకుండా నిర్మాణం.. మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని వివరించారు. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో ఆదివాసీ సంఘాల అభిప్రాయాలు తెలుసుకునేందుకు తాను ఇక్కడికి వచ్చానని చెప్పుకొచ్చారు. సంప్రదాయంలో ఎలాంటి లోటు పాట్లు రాకుండా ఉండాలనేదే తమ అభిమతమని ఉద్ఘాటించారు. మేడారంపై నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

**భక్తితో పనిచేయాలి..**

రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్లుగా సమ్మక్క – సారలమ్మ ఆలయం ఉందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ఆదాయం ఆశించి కాదని%ౌ% భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

**ఆ బాధ్యత ఆదివాసీలపై ఉంది..**

జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగు నీటి పారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అవసరమైన చోట చెక్ డ్యామ్‌లు నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే వందరోజులు సమ్మక్క – సారలమ్మ అమ్మవార్ల మాలధారణ చేసినట్లుగా నిష్టతో పనిచేయాలని సూచించారు. మేడారం ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత ఆదివాసీలపై ఉందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణలో ఆ 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపై 'సుప్రీం' స్టే

**దిల్లీ:** ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆదేశాలు సరే... ఆచరణకు దారేదీ...

**వరంగల్ :** సర్పంచుల పదవీకాలం ముగిసిపోవడంతో పంచాయితీల నిర్వహణ భారాన్ని నెత్తికెత్తుకున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రస్తుతం దసరా పండుగ నిర్వహిం చడం ఎలా అనే అయోమయంలో పడ్డారు. రెండు సంవత్సరాలుగా పంచాయతీల నిర్వహణ బాధ్యతలను చేపట్టిన పంచా యతీ కార్యదర్శులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఇప్పటికే జేబు నుంచి చెల్లింపులు చేస్తూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్లు, మైనర్ రిపేర్లు చేయిస్తు న్నారు. ఈ క్రమంలో దసరా పండుగ నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు గుది బండగా మారింది.దాదాపు 13 నెలలకు పైగా పంచాయతీల నిర్వహణ బిల్లుల చెల్లింపు నిలిపివేయడంతో, కొంతకాలం ఫర్మ్‌ల ద్వారా ఎలక్ట్రికల్ సామాగ్రి, పైప్ లైన్లకు సామాగ్రి, ఇతర సామాగ్రి తెచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. అయితే ఇప్పుడు ఫర్మ్ యజమా నులు కూడా పంచాయతీలకు సామాగ్రి ఉద్దెరగా ఇవ్వడానికి నిరాకరిస్తున్నారుదీనితో గత కొంతకాలంగా తప్పనిసరి పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు తమ వేతనాల్లో నుంచి కొంత గ్రామ ప్రజల ఇబ్బందుల తీర్చడానికి వినియోగిస్తుండగా, ఇంకొంతమంది బయట అప్పులు తెచ్చి గ్రామాల్లో పైప్ లైన్ల మరమ్మత్తులు, వీధిలైట్లు, ఇతర చిన్న చిన్న మరమ్మత్తులు చేయించారు. అది కూడా ఇప్పుడు మరింత భారం కావడంతో ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ బయటకు చెప్పుకోలేక లోపల దాచుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 482 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో ఒక్కో పంచాయతీకి తక్కువలో తక్కువ లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల వరకు బిల్లులు బకాయి ఉన్నట్లు చెబుతున్నారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా సుమారు 5 కోట్ల వరకు పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉన్నట్టు చెబుతున్నారు. ఇటీవల ముత్యాలమ్మ బోనాల పండుగ ప్రతి గ్రామంలో నిర్వహించగా అప్పుడు కూడా అప్పు తెచ్చి నిర్వహించామని, ఇప్పుడు అప్పు కూడా అప్పుడు పుట్టని పరిస్థితి నెలకొందని వాపోతున్నారుప్రతిరోజు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ట్రాక్టర్కు డీజిల్ ఖర్చులు కూడా చెల్లించే పరిస్థితి లేకుండ పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తే సర్పంచులు బాధ్యతగా తీసుకొని ఘనంగా దసరా పండగ నిర్వహించే పరిస్థితి ఉండగా, పంచాయతీ కార్యదర్శులు ఆ స్థాయిలో నిర్వహించలేకపోతున్నట్లు చెబుతున్నారు. నిత్యం తాగునీరు, పారిశుధ్య నిర్వ హణ, వీధిలైట్లు, చిన్న చిన్న మరమ్మతులకు చేతి నుండి డబ్బులు పెట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. గ్రామాల్లో సర్పంచులు లేకపోవడం వల్ల దసరా పండగ నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు గుదిబండగా మారింది. ఇప్పటికే చేతి నుండి కొంత, అప్పు తెచ్చి మరికొంత పెట్టుబడి పెట్టి గ్రామాల్లో నిర్వహణ భారాన్ని తలకు మించినప్పటికీ మోస్తున్నామని ఇప్పుడు దసరా పండుగ నిర్వహిం చడం తమకు గగనంగా మారిందని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# సంపాదకీయం

## ఒడిదుడుకుల అమెరికా- భారత్ సంబంధాలు

రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తూ యుక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందనే కుంటిసాకుతో, భారత్ అధిక సుంకాలు విధిస్తూ 'సుంకాల రారాజు'గా నిలిచిందని ఆరోపిస్తూ ప్రతీకారంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 50 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో వాణిజ్యంలో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. ఈ విషయమైయమై బ్రెండెన్ ల్లించ్ నాయకత్వంలో క్రొత్త ఢిల్లీకి వచ్చిన అమెరికా ప్రతినిధి బృందానికి, భారత వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి భారత బృందానికి మధ్య జరిగిన చర్చల్లో పెద్ద పురోగతి కనిపించలేదు. అయితే భారత ప్రధాని నరేంద్రమోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయయడం, దృశ్య మాధ్యమాల ద్వారా చర్చలు కొనసాగించి రత్వరలోనే ఒక అంగీకారానికి రావాలని నిర్ణయించడమే ఓ సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. భారత్‌కు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి వ్యవసాయోత్పత్తులు, పాలు, వివిధ రకాల వెన్నలు, పాలపొడి వంటి పాడి ఉత్పత్తులు ఎగుమతి చేయాలని, 146 కోట్ల అతి పెద్ద జనాభా గల మార్కెట్‌ను చేజిక్కించుకోవాలని అమెరికా తహ తహలాడుతోంది. అందుకు సరళమైన సుంకాల తో అనుమతి ఇవ్వాలని దశాబ్దాలుగా మన దేశంపై ఒత్తిడి తెస్తోంది. అయితే 86 శాతం చిన్న, సన్నకారు రైతులు, 8కోట్ల పాడిరైతుల జీవితాలపై దుష్ప్రభావము పడుతుందని భారత ప్రభుత్వం అందుకు అంగీకరించడంలేదు. అదీగాక పాల అధికోత్పత్తికి వాడే దాణాలో కలిపిన ఏంజైములుమ మాంస కృత్తులు అధికంగా ఉండటం, ఆరోగ్యానికి హానికరమని భావించడం, అవి భారత ఆచారాలు, సాంప్రపదాయలు,ఆహార అలవాట్లకు విరుద్ధంగా ఉండటం వల్ల ప్రభుత్వం వాటికి అనుమతించడము లేదు.

దీంతో డాలర్ ప్రభువు ట్రంప్‌కు పట్టరాని ఆగ్రహము కిలిగి భారత్‌ను ఆర్ధికంగా దెబ్బతీయడానికి 50 శాతం సుంకాలు విధించడంతో, జౌళీ వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, వజ్రాలు, స్వర్ణాభరణాలు, టోలు వస్తువులు, పాదరక్షలు, సుగంధ ద్రవ్యాలు రబ్బర్, రొయ్యలు, చేపలు, ఇతర మత్స్య సంపద ఉత్పత్తిలో భాగస్వాములైన లక్షలాది మంది మహిళలు ఇతర శ్రామికుల జీవనోపాధులపై తీవ్ర ప్రభావం పడింది. పనులు, ఆదాయాలు కోల్పోయివారు వీధినపడి ఆక్రోషిస్తున్నారు. రొయ్యల ఎగుమతులలో 80 శాతం, చేపలు, సముద్రఉత్పత్తులో 39 శాతం ఆంధ్రప్రదేశ్ నుండి జరుగుతున్నాయి. ట్రంప్ సుంకాల దెబ్బకు వాటి ఎగుమసతులు ఆగిపోయి 25 వేల కోట్ల నష్టం వాటిల్లిందని ,అంచనా. అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా అభివృద్ధి చేస్తానని, తయారీ రంగంలో మేటిగా నిలుపుతానని, అన్నింటా అమెరికాయే ఫస్ట్ అని నినదిస్తూ, శ్వేత జాతి దురహంకారాన్ని రెచ్చగొట్టి రెండో దఫా అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ ఇంటాబయటా పెట్రేగి పోతున్నాడు. భారత్‌పైనే గాక బ్రెజిల్, అర్జెంటీనా, మెక్సికో, కెనడా తదితర దేశాలపై భారీ సుంకాలు విధించి అమెరికా మళ్లీ సామ్రాజ్యవాద పెత్తనాన్ని, ప్రాబల్యాన్ని పెంచడానికి చేస్తున్న యత్నాలు అంతర్జాతీయ వ్యవస్థలను అతలాకుతలం చేస్తున్నాయి. వ్యవసాయోత్పత్తులకు సంబంధించి భారత్ 64.3, దక్షిణ కొరియా 57 శాతం, టర్కీ అన్ని వస్తువులపై 17.3, భారత దేశం సగటున16.2 సుంకాలు విధిస్తున్నాయి. అమెరికాలో సేద్యంపై ఆధారపడి జీవిస్తున్న వారు 2శాతం, యూరోపియన్ దేశాలలో కేవలం 4శాతం కాగా, చైనాలో 22 శాతం మందికి వ్యవసాయమే జీవనాధారం. అమెరికాలో వేల ఎకరాల వ్యవసాయ క్షేత్రాలను కంపెనీలు అత్యాధునిక యంత్రాలు, నూర్పిడి పరికరాలతో చేయడం వల్ల సాగు ఖర్చు తక్కువ. యూరోప్ చైనా తదితర దేశాలలో కూడా యంత్రాల వాడకము వల్ల సాగు ఖర్చు తక్కువ ఉత్పాదకత ఎక్కువ. 2024లో చైనా100 బిలియన్ డాలర్లు, అమెరికా 59 బిలియన్ డాలర్ల వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకున్నాయి. అమెరికా భారీగా మొక్కజొన్న, పత్తి వంటి 182.8 బిలియన్ దాలర్లవ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేసింది. అమెరికా, చైనా అనుభవాలను భారత ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి. పంట సీజన్లో యూరియా తదితర ఎరువులను సరఫరా చేయలేనిస్థితి భారత ప్రభుత్వానిది. మన దిగుమతులలో మూడోవంతు వంటనూనెలే. వాటిపై 10 శాతం సుంకం. పత్తిపై సున్నా, పచ్చబఠానీల పై నామమాత్రంగా సుంకాలున్నాయి. అమెరికా కోడికాళ్లపై వాల్ నట్స్ పై 100శాతం, యాపిల్స్ పై 50శాతం, పాలపొడిపై50 శాతం సుంకాలు విధిస్తున్నారు. మనదేశం అతి పెద్ద బియ్యం ఎగుమతిదారు. బియ్యం దదిగుమతిపై 70 శాతం ఉంది. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు అవుతుంది కనుక అప్పటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని భారత ప్రభుత్వ లక్ష్యానికి చేరాలంటే వివిధ రంగాలలో ఎన్నో మార్పులు తేవాలి. అమెరికా సుంకాలు ఆదేశానికి కూడా నష్టం కలిగిస్తాయని,ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆందోళనలు వక్తమవుతున్నాయి. ప్రధాని మోడీ 2019 సెప్టెంబర్ లో అమెరికాలో పర్యటించి హ్యూస్టన్ లో జరిగిన సభలో ట్రంప్‌తో కర చాలనం చేశారు. ఇతర దేశాల ఆంతరంగిక రాజకీయ వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదనే నియమాన్ని పక్కన పెట్టి 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్ అంటూ ట్రంప్ కు అనుకూ లంగా ప్రచారం చేశారు. అప్పుడు బిడెన్ గెలిచారు. అయినా సుంకాల విషయంలో రెండోసారి అధ్యక్షుడైన ట్రంప్ కరకుగా వ్యవహరిం చడమే గాక అక్కడ పనిచేస్తున్న భారతీయులను ఇబ్బందులకు గురిచేసే నిర్ణయాలెన్నో తీసుకున్నారు. హెచ్1బి వీసాలపై ఎన్నో ఆంక్షలు విధించాడు. భారత్ అమెరికాలలో మితవాద ప్రభుత్వాలే అధికారంలో ఉన్నా ఇప్పుడు ప్రధాని మోడీ దేశ ప్రయోజనాల కోసం గళం వినిపించక తప్పలేదు. నిజానికి ప్రచ్ఛన్న యుద్ధకాలం నుండి భారత అమెరికా సంబంధాలలో ఎన్నో ఒడిదుడుకులు తప్పడం లేదు. అమెరికా పాకిస్తాన్ పాలకులను దువ్వుతూ ఆయుధ,ఆర్థిక సాయం అందిస్తూ వస్తోంది. 1971 లో ఎన్నికయిన షేక్ ముజిబుర్ రహమాన్ కు పాక్ సైనిక పాలకులుఅధికారం అప్పగించకిపోవడం,సైనిక దమన కాండతో ఆగ్రహించిన బంగ్లా ప్రజలు విముక్తి పోరాటాన్ని ప్రారంభించగా భారత్ నైతిక మద్దతు ఇచ్చి ఆయుధ సహాయం చేసింది. లక్షలాదిమంది శరణార్థులకు ఆశ్రయమిచ్చి ఆదుకుంది. అప్పుడు అమెరికా అధ్యక్షుడుగా ఉన్న రిచర్డ్ నిక్సన్ పాక్‌కు మద్దతుగా తమ సప్తమ నౌకా దళాన్ని పంపారు. దీటుగా అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు మద్దతుగా నిలవడంతో వెనుదిరగక తప్పలేదు. అలా యెన్నో అవాంతరాలు, విభేదాలతో నడిచిన భారత అమెరికా సంబంధాలు 2000సం.లో అప్పటి అధ్యక్షుడు క్లింటన్ భారత్ పర్యటనకు రావడముతో కొత్త మలుపు తిరిగాయి. తర్వాత అధికారములోకి వచ్చిన భారత్‌మెరికా ప్రభుత్వాలు, నేతలు కూడా యధాశక్తి చేసిన కృషితో రెండు దేశాల సంబధాలు ఈ స్థాయికి వచ్చాయి. ఇటీవల భారత దళాలు పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడిచేసి ధ్వంసం చేసినపుడు తన జోక్యంతోనే భారత్ దాడులు ఆపిందని ట్రంప్ పదే పదే కోతలు కోయగా భారత్ ఖండించింది. ఏదేశంతో సంబంధాలైనా ,వాణి జ్యమైనా పరస్పర్సప్రయోజానాల ప్రాతిపదికగానే జరగాలి. ట్రంప్ నిర్ణయాలు అమెరికాకు నష్టం కిలిగిస్తాయని ఆయుధ తదితరపరిశ్రమ వర్గాలు ఆందోళనవ వ్యక్తం చేయటంతో పెంటగన్ సూచనపై కంపెనీలునీలు తమకు అవసరమైన నిపుణులను ఉద్యోగాలలోకి తీసుకోవచ్చు నని మినహాసయింపుఇవ్వడం కొంత ఊరట. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై జరుగుతున్న చర్చ లు త్వరలో ఒక కొలిక్కి రాగలవని ఆశాభా వము వ్యక్తం అవుతోంది. మోడీ తన మిత్రుడని, భారత్ గొప్ప దేశమని ట్రంప్ కొత్త రాగం వలపించగా,అమెరికా సహజ మిత్రదేశం అని మోడీ స్పందన. భారత్ తొలి నుండి స్వతంత్ర విదేశాంగ వాణిజ్య విధానాలను అనుసరిస్తోంది. సోవియట్ కుప్పకూలాక ఏకధ్రువ ప్రపంచంగా కొన్నాళ్ళు అమెరికా కు తిరుగులేదని ఊదరగొట్టారు. చైనాలో పుతిన్,మోడీ,షి జిన్ పింగ్ లసమావేశం తర్వాత అమెరికా తత్తరరపడి కొంత తగ్గింది. ప్రాచీన సంస్కృతి,నాగరికత గల భారత్ చైనాలు దగ్గరైతే ఉభయ తారకంగా వుంటుంది చైనాకు మన ఎగుమతులు పెంచాలి. ప్రస్తుతం దిగుమతులే ఎక్కువ. నాయకత్వం మన ప్రజల బహుళ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని దృఢంగా వ్యవరించినపుడే ,మన ఎగుమతులను వివిధ దేశాలకు విస్తరించినపుడే లక్ష లాదిమంది ఉద్యోగ ఉపా ధులను కాపాడగలం. భారత్ అన్ని రంగాలలో రానున్న కాలము లో అభివృద్ధి చెందిన దేశంగా ఎదగ డానికి ఎంతో శ్రమించాల్సివుంది.

# విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ



విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించ వలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధి లోనూ, ఉద్యమాలలోనూ విద్యార్థులు పాలు పంచుకుంటారు. ఒక్కొక్కసారి ఆవేశం ఎక్కువ కావచ్చు కానీ కల్లాకపటం ఎరగని నిర్మల, సున్నిత మనస్కులు విద్యార్థులు. వారు కూడా సంఘజీ వులే, సంఘంలో భాగస్వాములే, సంఘసేవ వారికీ సామాజిక బాధ్యతగా ఉంది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేసే అవకాశాలను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. విద్యను ఆర్జించే వయసులోనే యువతీ యువకులలో సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహ ను కలిగించేందుకు 'జాతీయ సేవా పథకం' (ఎన్ఎస్ఎస్) ప్రారంభమైంది. నిరుపేదల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ, సమాజ సేవ చేసే లక్ష్యంతో జాతిపిత మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24వ తేదీన ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా మొదలు పెట్టారు. అప్పటి "విశ్వ విద్యాలయాల నిధుల సంఘం" (యూజీసీ) చైర్మన్ రాధాకృష్ణన్ జాతీయ సేవా పథకాన్ని విద్యా సంస్థలలో ప్రారంభించాలని సూచించారు. 1959 జనవరిలో జరిగిన సీఏబీఈ పాలక మండలి ఆయన సూచనకు ఆమోదం తెలిపింది. 1952లో పంచవర్ష ప్రణాళికలో ప్రతిపాదించబడి, 4వ పంచవర్ష ప్రణాళికలో ప్లానింగ్ కమిషనర్ ద్వారా 5కోట్ల రూపాయలను ఎన్ఎస్ఎస్ పథకానికి కేటాయించారు. 1958లో అప్పటి ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ దేశంలోని ముఖ్య మంత్రులకు జాతీయ సేవా పథకాన్ని అమలు చేయాలంటూ లేఖలు రాశారు. ఈ పథకానికి తగిన వ్యూహ రచన చేయాలని కూడా ఆయన కేంద్ర విద్యాశాఖను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 విశ్వ విద్యాలయాలలో సుమారు 40,000 మంది వాలంటీర్లతో అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి వి.కె.ఆర్.రావు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 1999 నాటికి ఈ పథకంలో 13,52,000 మంది వాలంటీర్లు ఉన్నారు. 176 విశ్వ విద్యాలయాల పరిధిలో లక్షలాది మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో సేవలందిస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్ఎస్ఎస్ యూనిట్లను కళాశాల స్థాయిలో ప్రారంభించారు. లక్షలాది మంది వాలంటీర్లు సమాజ సేవలో భాగస్వాములు అవుతున్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వలంటీర్లుగా చేరతారు. మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం, రక్తదాన శిబిరాలు, అక్షరాస్యత వంటి కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. సామాజిక కార్యక్రమాల అమలులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒకనాడు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఒకవైపు విద్యా వ్యాసంగాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు సంఘసేవకు విద్యార్థులను సమాయాత్త పరచేదే జాతీయ సేవా పథకం. సామాజిక కార్యక్రమాలపై యువతకు తర్ఫీదునివ్వడమే గాక, వారి సేవలను వినియోగించు కోవడం ఎన్ఎస్ఎస్‌లో కనిపిస్తుంది. కళాశాల స్థాయిలో ఎన్ఎస్ఎస్ విభాగాలకు ప్రిన్సిపాల్ పర్యవేక్షకుడిగా, ఒక అధ్యాపకుడు ప్రోగ్రాం అధికారిగా వ్యవహరిస్తారు. సమాజ సేవ పట్ల ఆసక్తి చూపే విద్యార్థులను ఇందులో చేర్చుకుంటూ, ప్రతి వందమంది విద్యార్థులను ఒక యూనిట్‌గా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూంటారు. రెండు విద్యా సంవత్సరాలలో కనీసం 240 గంటలు సంఘసేవలో పాల్గొనేలా కృషి జరుగుతోంది. భావితరాలకు వారసులైన విద్యార్థులు జట్లుగా పనిచేస్తూ ఐక్యతా భావాన్ని పంచుకుంటారు. సమాజంలో విద్యార్థి తన స్థానాన్ని, గమ్యాన్ని నిర్ణయించు కొనేలా చేయడం ఇందులోని ప్రధాన అంశం. విద్యార్థులు చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో సామాజిక సేవలో పాల్గొనేలా చేయడమే జాతీయ సేవా పథకం ప్రధాన ధ్యేయం. కళాశాల ప్రిన్సిపాల్ నిర్ణయించిన ప్రకారం సమీప ప్రదేశాల్లో ఆలయాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాలలో అపరిశుభ్రతను తొలగించడం, మంచినీటి సౌకర్యాల మెరుగుదలకు శ్రమదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ శిబిరాలలో నిర్వహిస్తుంటారు. ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అక్కడి వసతులను గ్రామస్తుల సహకారంతో మెరుగు పరచేందుకు విద్యార్థులు కృషి చేస్తారు. రక్తదానం, ఉత్సవాలలో స్వచ్ఛంద సేవ, అతివృష్టి, అనావృష్టి, వరదలు, తుఫానులు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు విరాళాలు సేకరించి తగు సహాయ సహకారాలను అందించడం కూడా ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలుగా ఉన్నాయి. అక్షరాస్యతా కార్యక్రమాల అమలులో భాగస్వాములు కావడం, ఆరోగ్య సూత్రాలను బోధించడం, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలను చైతన్య పరచడం వంటి కార్యక్రమాల్లోనూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా విశ్వ విద్యాలయాలు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తాయి. ఉద్యోగ నియామకాలు, ఇతర సందర్భాల్లో ఈ సర్టిఫికెట్ లకు విలువ ఉంటుంది. ఆర్మీ, ఎయిర్ ఫోర్సు, మిలటరీ, నర్సింగ్ సర్వీసులలో, పోలీసు, టెలికాం, సమాచార వ్యవస్థ తదితర విభాగాల్లో నియామకాల సందర్భంగా ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. 'నా కోసం కాదు, నీ కోసమే..' అనే దీక్షా నినాదంతో- సేవలు అందించడమే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల లక్ష్యం. యువతలో సామాజిక స్పృహను కల్పిస్తూ, వారిని సేవా భావంతో ముందుకు నడిపించడం నిరంతర కార్యక్రమంగా కొనసాగాలి. ఈ లక్ష్యంతో ఏర్పాటైన జాతీయ సేవా పథకం ఎంతోమంది విద్యార్థులను ఆకర్షిస్తోంది. ఈ పథకంలో చేరిన వారు క్రమశిక్షణ, సామాజిక చైతన్యం కలిగి జీవితంలో ముందుకు రాణించే అవకాశం ఉంది.

# భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేద్దాం!



'హాలీవుడ్' పేరుకు ప్రేరణగా బొంబాయి కేంద్రంగా అంతర్జాత స్థాయి చలనచిత్రాలను నిర్మిస్తున్న హిందీ సినీ పరిశ్రమను "బాలీవుడ్" అని పిలుస్తున్నాం. 1970ల్లో ప్రారంభంపైన బాలీవుడ్ సినీ వైభవం నేడు హాలీవుడ్ దృష్టిని కూడా ఆకర్షించడం, అత్యుత్తమ సినిమాలను తీస్తూ ప్రపంచ సినీ ప్రేక్షకుల మనసులు దోయడం జరుగుతోంది. హిందీ భాష సినిమాల ద్వారా భారతీయ నృత్యాలు, సాంస్కృతిక వారసత్వ సంపద, కళలు, గీతాలు, సంగీత మాధుర్యాలను భారతీయ ప్రేక్షకులకు కాకుండా ప్రపంచ దేశాల ప్రజల మన్ననలు సహితం పొందడం మన బాలీవుడ్ విజయంగా భావించాలి. తెలుగు సినీ పరిశ్రమను "టాలీవుడ్" అని, కేరళ మలయాళ సినీ పరిశ్రమను "మాలీవుడ్" అని, కన్నడ సినీ పరిశ్రమను "సాండల్‌వుడ్" అని, పంజాబీ సినీ పరిశ్రమను "పాలీవుడ్" అని, గుజరాతీ సినీ పరిశ్రమను "డాలీవుడ్" అని, బెంగాలీ/మరాటీ/ఒడియా సినీ పరిశ్రమను "ఓలీవుడ్" అని, అస్సామీ సినీ పరిశ్రమను "జాలీవుడ్" అని, భోజ్‌పురీ సినీ పరిశ్రమను "భోజ్‌వుడ్" అని, తమిళ సినీ పరిశ్రమను "కొలీవుడ్" (చెన్నై, కొడంబాకమ్ పేరుతో) అని, లాహోర్ కేంద్రంగా పాకిస్థానీ సినీ పరిశ్రమను "లాలీవుడ్" అని పిలవడం పరిపాటి అయ్యింది. భారత "జాతీయ సినీ అవార్డుల ప్రదానం", "అంతర్జాతీయ ఫిలిమ్ ఫెస్టివల్" నిర్వహణ, "ఫిలిమ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా" ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాల నిర్వహణతో బాలీవుడ్ సినీ పరిశ్రమ ఖ్యాతి ప్రపంచవ్యాప్తం కావడం చూస్తున్నాం. మన హిందీ సినిమాలు ప్రపంచ దేశాల్లో కూడా మంచి ఆదరణ పొందడం నేడు సర్వసాధారణం అయ్యింది. బాలీవుడ్ సినిమా ద్వారా మనసులను రంజింపజేసే సుస్వర సంగీతం, ఆకర్షణీయ క్లాసికల్/నాన్- క్లాసికల్ డ్యాన్సులు, మన ఆచార వ్యవహారాలు, భారతీయ జీవనశైలి, మానవీయ విలువలు, చారిత్రక/పౌరాణిక చరిత్రలు, మరిచి పోలేని పాత్రలు ఎన్నో మన బాలీవుడ్ స్థాయిని అంతర్జాతీయ స్థాయికి చేర్చడం జరిగింది. 24 సెప్టెంబర్ 1913 రోజున దాదాసాహెబ్ పాల్కే నిర్మించిన భారత తొలి పూర్తి నిడివి కలిగిన "రాజా హరిశ్చంద్ర" సినిమా విడుదల కావడంతో ఆ అపూర్వ ఘట్టానికి గుర్తుగా ప్రతి ఏట 24 సెప్టెంబర్ రోజున "ప్రపంచ బాలీవుడ్ దినోత్సవం (వరల్డ్ బాలీవుడ్ డే)" పాటించడం 2014 నుంచి ప్రారంభం అయ్యింది. భారతీయ తొలి కలర్ సినిమా "కిషన్ కన్నయ్య" 1937లో విడుదల కావడం ఒక ప్రధాన అంశంగా తీసుకోవాలి. సామాజిక అంశాలతో కూడిన ఫామిలీ డ్రామాల కేంద్రంగా 1940ల్లో భారతీయ సినిమా స్వర్ణ యుగం ప్రారంభం అయ్యింది. ప్రపంచ సినీ ప్రభావంతో భారతీయ బాలీవుడ్ సినిమా కొత్త పుంతలు తొక్కుతూ, టెక్నాలజీని ఒంటపట్టించుకొని అద్భుతాలు తెరపై చూపిస్తూ బాలీవుడ్ సినీ పరిశ్రమ ఉజ్వలంగా ముందుకు సాగుతోంది. 1990ల తర్వాత పూర్వపు సినీ పరిశ్రమ నూతన రంగురంగుల కాస్ట్యూమ్స్, అద్భుత సంగీత సరాగాలు, ఉద్విగ్నభరిత కథ గమనాలతో "న్యూ బాలీవుడ" రంగులు పూసుకొని దేశ సరిహద్దులను చెరిపివేస్తూ ప్రపంచ మానవాళి ఇంటిలో, వారి మనసుల్లో తిష్ట వేస్తున్నది. నాటి బాలీవుడ్ సినిమాలు షోలే, దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే, ముగల్- ఈ- ఆజామ్, త్రీ-ఈడియట్స్ లాంటి సినిమాలు ప్రపంచ బాక్స్ ఆఫీస్‌లను సహితం బద్దలు కొట్టడం జరిగిపోయింది. బాలీవుడ్ సినిమాల్లో అత్యంత పొడవైన సినిమాగా "ఎల్‌ఓసి కార్గిల్" సినిమా (గంటలు 4.15 నిమిషాలు) నిలిచింది. నేడు ప్రతి ఏట బాలీవుడ్ పరిశ్రమ నుంచి దాదాపు 1,000 సినిమాలు నిర్మితం అవుతున్నాయి. అన్ని భాషల్లో కలిపి భారతీయ సినీ పరిశ్రమ ద్వారా ఏడాదికి 3,000 సినిమాలు విడుదలై దాదాపు 10,000 సినీ థియేటర్లలో ప్రదర్శిస్తాం అవుతున్నాయి. ప్రపంచ బాలీవుడ్ దినోత్సవ వేదికగా మన సినీ పరిశ్రమ కీర్తిని చర్చించుకోవడం, పైరసీ సమస్యను కట్టడి చేయడం, మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా సినిమాలు తీయడం, డిజిటల్ యుగపు యువత దృష్టిని ఆకట్టుకోవడం లాంటి అంశాలను ప్రచారం చేయడం జరగాలి. వాణిజ్యపరమైన సినిమాలతో పాటు మన పునాదుల ఆధారంగా సంస్కృతి వారసత్వాలు ఉట్టిపడే విధంగా సినిమాలు తీయడం సమాంతరంగా కొనసాగాలి. సినిమా ఒక వినోదం మాత్రమే కాదని, ఆ పరిశ్రమ ద్వారా మన కళలను కాపాడుకోవడం, సంస్కృతులను రేపటి తరానికి పరిచయం చేయడం, ఆ కథల నుంచి స్ఫూర్తిని పొందడం జరగాలి. నేడు ఓటిటి వేదికలు రావడం, గ్రాఫిక్ టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో భారతీయ చలనచిత్ర పరిశ్రమ ఒక అతి పెద్ద ప్రజాదరణ పొందిన పరిశ్రమగా కొనసాగుతున్నది. భిన్న భాషల భారతంలో అనేక సినిమాలు విడుదల అవుతూ మనకు తెలియకుండానే మన సామాజిక జీవన విధానాలను ప్రభావితం చేస్తున్నాయి. నేటి సినిమాలు మన సంస్కృతికి అద్దం పడుతూ, కళలను పోషిస్తూ, కథలతో కట్టిపడేస్తూ, పరిమిత స్థాయిలో పాశ్చాత్య రంగులను పులుముకుంటూ ముందుకు సాగాలని కోరుకుందాం.

# బీమాఏజెంట్ల సమైక్య ఆధ్వర్యంలో జిఎస్టి సంబరాలు




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** జీవిత బీమా పాలసీలపై కేంద్ర ప్రభుత్వం విధించిన 18 శాతం జీఎస్టీ ని తొలగించిన సందర్భంగా కార్యాలయ ఆవరణలో భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య 1964 ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కటకం సతీష్ మాట్లాడుతూ... గత ఎనిమిది సంవత్సరాలుగా ఏజెంట్లు కార్యాలయం ముందు మరియు ఢిల్లీలో చేసిన శాంతియుత ధర్నా కార్యక్రమం ద్వారానే కేంద్ర ప్రభుత్వం ఇట్టి వస్తు సేవా పన్నులను (జిఎస్టిని) తొలగించడం జరిగిందన్నారు. జీఎస్టీ ని తొలగించుటకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్,పార్లమెంటు సభ్యులు గడ్డం వంశి మరియు ఆఫీస్సిబ్బందికి వికాసాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో శాఖ కార్యనిర్వహణాధికారి గోపతి మల్లేష్ ఆర్థిక కార్యదర్శి అంబాల బాబు డివిజన్ నాయకులు జెవిరమణారావు చింతల శ్రీనివాస్, బూర్ల దామోదర్, గుడి కందుల రవి,భాస్కర్ల కుమార స్వామి, డి.నరసింగం వి.తిరుపతిరెడ్డి, టి .ఆర్ రఘు, వి.బుచ్చి రాజు ఆకుల సంజీవ్, ఆఫీస్ సిబ్బంది కడిపాక శ్రీనివాస్, బత్తుల మహేష్, వికాసాధికారులు పబ్బతి రవీందర్ రెడ్డి,ఎల్ రమణారెడ్డి, పి.శ్రీనివాస్ సంబయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే చందర్ జన్మదిన వేడుకలు





**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** రామగుండం నియోజకవర్గ జన హృదయ నేత, ఆపద్బాంధవుడు,మనసున్న మారాజు మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు రామగుండం నియోజక వర్గం పాలకుర్తి, అంతర్గాం, రామగుండం కార్పోరేషన్ పరిధిలో ఘనంగా బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు, కోరుకంటి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లో గ్రామాల్లో సేవ కార్యక్రమాలు అన్న దాన కార్యక్రమాలు, అర్దిక సహాయలందిం చారు. కోరుకంటి చందర్ క్షేమంగా నిండు నూరేళ్ళు ఆయూర్ ఆరోగ్యాలతో వర్ధిలాలని దేవాలయాల్లో పూజ కార్యక్రమాలు చేపట్టారు.రామగుండం పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తబిత అశ్రమంలో అన్నదానం చేశారు. ఎన్టీపీసీ సాయి సేవ మందిర్ లో మాజీ కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్ కుమ్మరి శారద దంపతులకు అన్నదానం చేశారు. స్దానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మాజీ కార్పోరేటర్ పాముకుంట్ల భాస్కర్ నాయకులు నీరటి శ్రీనివాస్ ధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక వ్యవస్దాపకులు కౌటం బాబు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు ముద్దసాని సంధ్యా రెడ్డి అధ్వర్యంలోజ్యోతి గాంధీ పౌండేషన్, అక్షయ పాత్ర ఫాం డేషన్ సంయుక్త నిర్వహణలో దివ్యాంగులైన మహిళలకు విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు కోరుకంటి మణి దీప్ చేతుల మీదుగాచీరలను అందించారు. బిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ నారాయణ దాస్ మారుతి అధ్వ ర్యంలో జ్యోతి గాంధీ పౌండేషన్ నిర్వహణలో పేదింటి పిల్లలకు పాకెట్ మనీ అందించారు. టిఆర్ఎస్వీ రామగుండం నియో జకవర్గ కోఆర్డినేటర్ కొలుగూరి సాయి కుమార్ చింటూ అధ్వర్యంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో పేదింటి వారికి పాకెట్ మనీ మాజీ మహిళ కార్పోరే టర్లు గాదం విజయ, కల్వచర్ల కృష్ణ వేణి, జనగామ కవిత సరోజిని, బాదే అంజలీ దేవి మహత్కార్యం చేపట్టారు. జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో డయాలిసిస్ పేషంట్లకు పాకెట్ మనీ అందించారు.అమ్మపరివార్ ఆశ్రమంలో కోలుగూరి సాయి కుమార్ ( చింటూ) అన్నదానం చేశారు. అంతర్గాం మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ సర్పంచ్ బండారి ప్రవీన్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈశ్వర కృప ఆశ్రమంలో అన్నదానం, 8 వ కాలనిలో సేవ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఆర్శనపల్లి శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ కొలిపాక మధుకర్ రెడ్డి ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ శిరంశెట్టి శ్రీనివాస్,అర్షణపెల్లి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్,కర్రీవేద శ్రీనివాస్ రెడ్డి,శివరాత్రి గంగాధర్, గుమ్ముల నవీన్, సారయ్య నాయక్, పార్నంది జస్వంత్ కాగితాల సాయి కృష్ణ పుల్లకొల ప్రశాంత్, బొడ్డుపల్లి ఆశ్వంత్ ముత్యాల రిషి, నస్పూరీ ఆకాష్, కోడి పుంజుల సాయి మహిళ నాయకురాలు కోడిపుంజుల కోమల తదితరులు పాల్గొన్నారు..


## శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం -

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**అగ్నిధార న్యూస్,(రామగుండం)** కార్మికులకు రావాల్సిన న్యాయమైన లాభాల వాటాను ఇవ్వకుండా మోసపూరిత లెక్కలు చూపించి కాంగ్రెస్ పార్టీ శ్రమ దోపిడీకి గురి చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ ఆఫీస్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధం గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూల్ బెల్ట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి లాభాల వాటాను ప్ర కటించారని అన్నారు. దీనికి రాజకీయ రంగు పులిని కార్మి కుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నాడని ఆమె అన్నారు. ఆమె వెంట హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ కూడా ఉన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకు లు నిట్టూరి రాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి మరియు హెచ్ఎంఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతిని దైవంగా పూజించే బతుకమ్మ



**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా రెండవ రోజు బతుకమ్మ పండుగ సంబరాలు.**

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళ వారం సంగారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ ఇంటర్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ ల ఆధ్వర్యంలో రెండవ రోజు బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాల కు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాల కు చెందిన పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ,మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు ఉద్యోగులు విద్యాశాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడి గా మారింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి ఐ ఈ ఓ గోవింద్ రామ్ ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో దొంగతనం మొలంగూర్ లో పట్టుబడిన దొంగలు



**అగ్ని ధార:న్యూస్/సెప్టెంబర్/23** శంకరపట్నం మొలంగూర్ గ్రామ శివారులో జరిగిన దొంగతనంలో భాగంగా జనగామ లో గొర్రెలు దొంగతనం జరగడంతో అక్కడి పోలీసులు విచారణ కొనసాగించి, కేశవపట్నం పోలీసుల సహకారంతో మొలంగూర్ శివారులో చాకచక్యంగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జనగామ ఎస్ఐ యాదయ్య తెలిపారు. మంగళవారం కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి, జనగామ ఎస్ఐ యాదయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జనగామలో చోరీకి గురైన గొర్రెలు మొలంగూర్ శివారులో పట్టుబడ్డారు.విచారణ చేయగా కేశపట్నం గ్రామానికి చెందిన కొంతమంది. గొర్రెలను దొంగిలించినట్లు పోలీసు విచారణలో వెల్లడైనట్లు జనగామ ఎస్ ఐ యాదయ్య తెలిపారు.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ లో పరిసరాల శుభ్రత



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం శివాజీ నగర్ మార్కెట్ లో నగర పాలక సంస్థ సిబ్బంది శ్రమదానం చేసి పరిసరాలు ఆవరణ పరిశుభ్రం చేశారు. మార్కెట్ వ్యాపారులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించడంతో పాటు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ వార్డు అధికారి మహేష్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ సానిటరీ జవాన్ లు శ్రీనివాస్ రెడ్డి దయానంద్ మెప్మా ఆర్ పి సుజాత ఎకో వారియర్స్ ప్రతినిధులు శివకృష్ణ కరుణాకర్ మహేందర్ ,మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి** మండలం. చిన్నంబావి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ తండ్రి పసుపుల ఈదన్న క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు. చిన్నంబావి మండల కేంద్రంలో వారి ఇంటి దగ్గర ఈదన్న గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్ ని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి. ఈటిక్యాల కృష్ణప్రసాద్. యాదవ్. జంగ బిచుపల్లి యాదవ్.పెబ్బేటి తేజారెడ్డి. మహాదేవ్ గౌడ్. వడ్డెమాన్ బిచ్చన్న.రాజకుమార్ నాయుడు.జ్యోతిగౌడ్.కంది మద్దిలేటి.ఉమేష్ నాయుడు. తగరం కల్లుశ్రీను.వడ్డెమాన్ విష్ణువర్మ. కృష్ణ మందడి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించారు.

## కోరుకంటికి జన్మదిన శుభాకాంక్షలు కేటీఆర్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ కి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోరుకంటి చందర్ తమ జన్మదినం సందర్భంగా మంగళవారం హైదరాబాదు లో కేటీఆర్ ని కలిశారు,కేటీఆర్ శాలువాతో సన్మానించి ఆశీస్సులు అందించారు.

# జోగులాంబ బ్యారేజ్ తోనే తెలంగాణ నీటి వాటా సాధ్యం

**కృష్ణానదిలో నీటి పంపకాల పై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అమలు చేయాలి.**

**జోగులాంబ బ్యారేజ్ మాట తప్పడంతోనే కేసీఆర్ ఓటమి.**

**జిల్లా వాసి సీఎం రేవంత్ రెడ్డి బ్యారేజ్ లు నిర్మాణం చేయాలి.**

**జోగులాంబ బ్యారేజ్ సాధన సమితి నాయకులు పెరుమాళ్ళ శ్రీనివాస్, తుమ్మల రవి కుమార్.**

**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** దక్షిణ తెలంగాణ లో కృష్ణా నదిపై కాళేశ్వరం మాదిరిగా బ్యారేజ్ లు నిర్మాణం కోసం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ను అమలు చేసి,నీటి వాటా తేల్చాలని అనంతరం కృష్ణా నదిపై నూతన బ్యారేజీల నిర్మాణం చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వెల్లటూరు గుందిమల్ల బ్యారేజ్ కం రోడ్ బ్రిడ్జి సాధన సమితి నాయకులు పెరుమాళ్ళ శ్రీనివాస్,తుమ్మల రవి కుమార్ లు డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దక్షిణ తెలంగాణ లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో దశాబ్దాలుగా ఉమ్మడి మహబూబ్నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో రైతులకు అన్యాయం జరుగుతుందని, కృష్ణా నదిలో న్యాయమైన నీటి వాట కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై, కృష్ణ బోర్డుపై ఒత్తిడి తీసుకవచ్చి కృష్ణ నది పై దక్షిణ తెలంగాణలో నూతన బ్యారేజ్ ల నిర్మాణంతో న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం తో దిగువ రాష్ట్రం ప్రాజెక్ట్ ల నిర్మాణంతో నీటి వినియోగం పెంచుకోవడం జరుగుతుంటే, తెలంగాణ పాలకులు చోద్యం చూస్తున్నారని అన్నారు.గత 10 ఏళ్ల లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర తెలంగాణ కాళేశ్వరం పై ఉన్న శ్రద్ధ దక్షిణ తెలంగాణ ప్రాజెక్టు ల పై చూపక పోవడంతోనే సాగు నీటి లో అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో సర్వస్వం కోల్పోయిన కొల్లాపూర్, అలంపూర్ నియోజకవర్గాలలో 53 గ్రామాలను కోల్పోయిన నిర్వాసితులకు జీ ఓ 98 ద్వారా ఉద్యోగాల కల్పనలో న్యాయం చేయలేదని, తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని కోరారు.



సాగునీటి రంగంలో ఆయా నియోజకవర్గాలలో కే ఎల్ ఐ, భీమా,జూరాల, రాజోలి బండ ప్రాజెక్టు ల ద్వారా ఆయకట్టు కు నీళ్ళు రాక పంటలు లేక ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లి కార్మికులుగా జీవనం సాగిస్తున్నరని అన్నారు.ఉభయ నియోజకవర్గాలలో ఉన్న కృష్ణా నదిపై వెల్టూరు గుందిమల్ల (జోగులాంబ బ్యారేజ్) బ్యారేజ్ కం రోడ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ జోగులాంబ బ్యారేజ్ నిర్మాణం మాట తప్పడంతోనే అమ్మవారి ఆగ్రహానికి గురి అయ్యారని అందుకే ఓటమి చెందారని అన్నారు.నేడు జిల్లా వాసి అయిన సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ తెలంగాణ కు నూతన బ్యారేజ్ లతో కృష్ణా నదిలో 60 నుంచి 100 టీఎంసీల నీటిని వాడుకోవచ్చని అన్నారు. పెండింగ్, కొత్త సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్నగర్ నల్లగొండ రంగారెడ్డి జిల్లాలో రైతులకు మేలు చేయాలని, నిర్వాసితులైనా కొల్లాపూర్ అలంపూర్ ఉభయ నియోజకవర్గాలకు వెల్లటూరు గుందిమల్ల బ్యారేజ్ కం రోడ్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ తిరుపతయ్య,తుమ్మల మధుబాబు, బిజ్జ మాధవ్, కేశవులు, అలంపూర్ చైతన్య యువజన సంఘం అధ్యక్షులు అంధ్యాల హరీష్ బాబు,టైలర్ రాజు,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆందోళనల వల్లనే లాభాల్లో వాటా ప్రకటన

**గుర్తింపు సంఘంతో చర్చించకుండా ప్రభుత్వంతో ప్రకటన చేయించడం ఏంటి.**

**ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.**

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి చేసిన ఆందోళనల వల్లనే రాష్ట్ర ప్రభుత్వం లాభాల్లో వాటా ప్రకటన చేశారని, ఇట్టి ప్రకటన విషయంలో యాజమాన్యం గుర్తింపు సంఘం తో చర్చించ కుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోని కార్మికుల ను, గుర్తింపు సంఘాలను అవమానించిదని దీనిని ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు గడిచినా లాభాలు ఎన్ని వచ్చాయో చెప్పకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే ఏఐటియుసి సెప్టెంబర్ 19 న లాభాలు ప్రకటించి 35 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించడం ద్వారా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది 34 శాతం వాటా ప్రకటన చేశారని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 20 న ముఖ్యమంత్రి ని కలిసి లాభాల్లో వాటా ప్రకటన మరియు కార్మికుల ముఖ్యమైన పెండింగ్ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం తో సెప్టెంబర్ 22 న యాజమాన్యం లాభాల్లో వాటా ప్రకటన కార్యక్రమంలో పాల్గొనాలని గుర్తింపు సంఘం కు తెలుపగా మా యూనియన్ నాయకత్వం హాజరు కావడం జరిగిందని, కాని యాజమాన్యం సంస్థ కు వచ్చిన లాభాలను గుర్తింపు సంఘం తో చర్చించ కుండా ఏకపక్షంగా ప్రభుత్వం తో ప్రకటన చేయించడాన్ని సోమవారం సింగరేణి భవన్ లో జరిగిన సమావేశంలో తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం తీరు కార్మికులను, గుర్తింపు సంఘం ను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలో వాటా విషయంలో యాజమాన్యం సరైన విధానం అవలంబించలేదని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో లాభాల్లో వాటా ప్రకటన విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న గత ముఖ్యమంత్రులు




గుర్తింపు సంఘం మరియు యాజమాన్యం తో చర్చలు జరిపి ప్రకటించే ఆనవాయితీ ఉందని, కానీ 2014 నుంచి కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రులను, ఎమ్మెల్యే ల సమక్షంలో వాటా ప్రకటన విధానాన్ని మార్చారని ఆయన ఆరోపించారు, అదే విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆయన ఆరోపించారు. గత కేసిఆర్ ప్రభుత్వానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏం లేదని, ఈ ప్రభుత్వం కూడా కేసిఆర్ విధానాలను సింగరేణి లో అమలు చేస్తుందని ఆయన ఆరోపించారు. సోమవారం జరిగిన లాభాల్లో వాటా ప్రకటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి ఆరువేల కోట్ల పైగా లాభాలు వచ్చాయని, నాలుగు వేల కోట్ల రూపాయలు సంస్థ భవిష్యత్తు అవసరాల కోసం అని పక్కకు పెట్టి కేవలం 2360 కోట్ల రూపాయల నుంచి 34 శాతం వాటా ఇస్తున్నామని 809 కోట్ల రూపాయలు దసరా పండుగ లోపు చెల్లిస్తామన్నారని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికుల వల్లే లాభాలు వస్తున్నాయని చెబుతున్న యాజమాన్యం పది వేల రూపాయలు బోనస్ అడిగితే ఇవ్వకుండా 500 పెంచడం ఏమిటి అని, బిక్షమా అని ఆయన ప్రశ్నించారు. లాభాల్లో వాటా ప్రకటన అనంతరం మా యూనియన్ నాయకత్వం అంతా సింగరేణి భవన్ కు వెళ్లి యాజమాన్యం అనుసరించిన వైఖరి ని తీవ్రంగా వ్యతిరేకించామని ఆయన పేర్కొన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల స్వంత ఇంటి పథకం, మారుపేర్ల సమస్య, కొత్త గనులు, అలవెన్సుల పై ఆదాయపు పన్ను చెల్లింపు, తదితర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలవడం జరిగిందని, ముఖ్యమంత్రి స్పందించి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. దీని పై యాజమాన్యం తో మాట్లాడగా త్వరలోనే సమస్యల పై చర్చించేందుకు నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాల కు పిలుపు నిస్తుదని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి. రావు, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరి రాజారత్నం, ఆర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్ నాయకులు దాసరి శ్రీనివాస్ పెద్దెల్లి శంకర్,సంతోష్,అటికేటి రాజు,సమ్మి రెడ్డి,శంకర్ రావు ఆకుల సురేష్, కీర్తి శేఖర్,రాజేందర్ తిరుపతి, వెంకటేష్, రాజయ్య శ్రీ కాంత్ పడాల కనకరాజు, గంగారపు చెంద్రయ్య ఆర్ రాజేశ్వరరావు,జె.దేవయ్య, తాని రాజబాబు, కలవల జగన్నాథం ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు

**మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని వెల్జాల్ గ్రామంలో పుల్జాల శ్రీనివాసులు ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ 3000 వేల రూపాయలు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 వేల రూపాయలు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ అజీజ్



నాయకులు వద్దే రాజు, లకు మల్ల మల్లేష్, పుల్జాల విష్ణు, చింత కాయల లక్ష్మణ్, ఎం ఏ. సయీద్, ఎరుకలి మల్లేష్, బచ్చాలకూర శ్రీనివాసులు, బాల్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో 35 వ దేవి న వరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి సందర్భంగా ఆలయ కమిటీ ఫౌండేషన్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ, తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో జరిగే ఉత్సవాలకు ఆలయాలను పువ్వులతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11 రోజులు ఉత్సవాలు జరుగుతాయని వాసవి మాత ఒక్కో రోజు ఒక్క రూపంలో దర్శనము ఇస్తుంది అని ఆలయ కమిటీ చైర్మన్ జూలూరి రమేష్ బాబు అన్నారు. సెప్టెంబర్ 22 బాలా త్రిపుర సుందరి దేవి, 23 గాయత్రీ దేవి, 24 అన్నపూర్ణాదేవి, 25 కాత్యాయని దేవి, 26 మహాలక్ష్మి, 27 లలితా త్రిపుర సుందరీ దేవి, 28 మహా చండీ దేవి, 29 సరస్వతి దేవి, 30 దుర్గా దేవి, అక్టోబర్ 1తేదీ మహిషాసురమర్దిని 2 రాజరాజేశ్వరి దేవి, అలంకరణతో భక్తులకు దర్శన మిస్తుందని భక్తులకు నిత్య అన్న ప్రసాదాం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలంలోని చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన సాటు అంజయ్య గత వారం రోజుల కిందట అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం బి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసు కొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజే యడం జరిగింది.ఈ కార్యక్రమం లో చుక్కపూర్ పి ఎ సి ఎస్ డైరెక్టర్ మావిలాపల్లి వెంకట్ రేడ్డి, రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు గుమకొండా మల్లా రెడ్డి,చుక్కపూర్ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు కాలూరి మలేష్,బాల మాలయ్య ,వీరయ, మలేష్,కృష్ణ, వీరేష్,దశరథ్, అంజయ్య, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మమ్మద్ అనారోగ్యాలతో మరణించడం జరిగింది.ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించిన ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలుపుతూ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో, బంగారుగడ్డ రాజశేఖర్, మాజీ వార్డ్ సభ్యులు దేశామోని రాములు, వడ్డే ఆంజనేయులు, జీన్నుకుంట్ల చంద్రశేఖర్, జనిల్, జిన్నుకుంట్ల దాస్, హైమద్, సమ్మద్ తదితరులు వివిధ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన కంకల చిన్నయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా కుటుంబానికి సానుభూతి తెలుపుతూ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి సభ్యులు కడల సంతోస మల్లేశ్,విజయ డైరీ అధ్యక్షులు కంకల శ్రీశైలం,మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, కల్వకుర్తి మండల బి ఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్ సీనియర్ నాయకులు యాదగిరి రెడ్డి, తాంద్ర తిరుపతయ్య మార్చాల ఆంజనేయులు యువ నాయకులు కడల శివ, అల్లుడు కృష్ణ ,కుటుంబ సభ్యులు కంకల బాల మల్లయ్య కంకల శివ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములు లాకుంటే సహించేది లేదు

**ట్రిబుల్ ఆర్ బాధితులకు అండగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రైతాంగానికి కష్టాలు ప్రారంభమైనాయి రైతుల పాలిట రాక్షస ప్రభుత్వంగా మారింది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సన్నా చిన్నకారు రైతుల పొట్టలుకొట్టి కేవలం ఆ వృత్తి పైన ఆధారపడి కాయకష్టం చేసుకుని చాలీచాలని బ్రతుకులతో కుటుంబాలను పోషించుకోలేక పిల్లలను చదివించుకోలేక అన్నము రామచంద్రా అని బతుకు ఈడ్చుకోస్తున్న అన్నదాతల భూములను అక్రమంగా రైతుల ఆమోదం లేకుండా అన్యాయంగా ప్రభుత్వ బలగాలతో బలవంతంగా లాక్కొని అదేక పథకాల పేరుతో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు. ట్రిబుల్ ఆర్ రోడ్ 765 గ్రిడ్ అని వేలాది ఎకరాలు కొల్లగొట్టి ప్రభుత్వం లో ఉన్న పెద్దలకు లబ్ధి కలిగించడానికి ఈ రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజా స్వామీకంగా ఒక దుర్మార్గ పాలన కొనసాగిస్తుంది కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్ మాడ్గల్ ఆమనగల్ తలకొండపల్లి మండలాలలో ట్రిబుల్ ఆర్ నిర్మాణంలో గతంలో నిర్ణయించిన అలైన్మెంట్ ను మార్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్ద నాయకుల రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులకు లబ్ధి చేకూర్చే విధంగా కనీస ప్రామాణికాలు నిబంధనలు పాటించకుండా చిన్న సన్న కారు పేద రైతుల భూములను కొల్లగొట్టి వారి జీవనోపాధికి భంగం కలిగిస్తూ కుటుంబం బజారున నిర్దాక్షణంగా పడవేయడం జరుగుతుంది ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చెప్పినప్పటికీ ఈ ప్రభుత్వం పెద్దల పక్షాననే ఉంటూ వారికి లబ్ధి చేకూర్చడానికి పేదల పొట్ట కొట్టడానికి కంకణం కట్టుకుంటుంది ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం పై తేదీ 25-గురువారం మధ్యాహ్నం 1.గంటలకు తెలంగాణ భవన్ హైదరాబాద్ లో పై నాలుగు మండలాల బాధిత రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి శ్రీకల్వకుంట్ల రామారావు, మాజీ సిద్దిపేట శాసనసభ్యులు టి హరీష్ రావు,హాజరై బాధితుల పక్షాన తదుపరి కార్యాచరణ నిర్వహించనున్నారు. కావున బాధిత రైతులు కార్యక్రమంలో పాల్గొనగలరని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు.

## నిరుపేద కుటుంబ మెడికల్ విద్యార్థి చదువుకు అండగా ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ సేవలు

**రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉప్పల వెంకటేష్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మండలంలోని నుచ్చుగుంట తండా చెందిన గిరిజన లంబాడ ఆడబిడ్డ వర్త్యావత్ యశస్విని నాయక్ మెడికల్ ఫలితాల్లో సీటును సాధించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఉప్పల చారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి చదువులకు అండగా 15000 వేల రూపాయలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తం చేసి గిరిపు త్రికలైన ఆడ పిల్లలు ఉన్నత విద్యలో రాణించడం సంతోషమని కల్వకుర్తి నియోజకవర్గంలో యశస్విని ఆదర్శంగా తీసుకొని ఆడపిల్లలు ఉన్నత ఉద్యోగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సిద్ధమోని రమేష్ గౌడ్,రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట శ్రీ సీతారామ సేవా సమితి ఆపన్న హస్తం..!

**పేద కుటుంబానికి రెండు నెలల రేషన్, కొత్త బట్టలు అందజేత**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** శ్రీ సీతారామ సేవా సమితి మానవతా దృక్పథంతో ఓ పేద కుటుంబానికి అండగా పిలిచింది. మంచిర్యాల జిల్లా సోమగూడెం సమీపంలోని దుబ్బపల్లిలో నివసిస్తున్న ఓరం కార్తీక్ అనే నిరుపేద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నడుం పనిచేయని స్థితికి చేరుకున్నాడు. ప్రస్తుతం కాలులు కూడా పనీ చేయక, పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కూడిన కుటుంబాన్ని పోషించేందుకు సామర్థ్యం లేక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న అతనికి పండుగ పూట కనీస అవసరాలు కూడా నెరవేర్చలేని దయనీయమైన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న గోదావరిఖని ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించి, కార్తీక్ కుటుంబానికి రెండు నెలల వరకు సరిపడే బియ్యం, నిత్యావసర సరుకులతోపాటు కొత్త బట్టలు అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు కార్తీక్, సురేష్, రాంచందర్, వాసు, శాంతికి, సేవా సమితి సభ్యులతోపాటు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, సబ్యులు కుట్కురి శాంతి, కొండలు రమాదేవి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. శ్రీ సీతారామ సేవా సమితి ఈ తరహా మానవీయ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ఎంతోమంది గుండెల్లో స్థానం సంపాదించుకుంటోందని సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ అన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు ఇచ్చిన రద్దు చేయడం సరికాదు

**బాధితులకు అండగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మున్సిపల్ పట్టణంలోని పులకంటి మైసయ్య కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఒక లక్ష రూపాయల బిల్లు ఇచ్చినా తర్వాత ఇచ్చిన ఇంటిని రద్దు చేస్తున్నాం లక్ష డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్న దాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆమనగల్ పట్టణంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారునీ ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్లో లబ్ధి పొందాలనే దురుద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మరో కొత్త నాటకం తెరపైకి తెచ్చి జడ్పీటీసీ ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజలను మభ్య పెడుతున్నా రు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం చాలా మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి రద్దు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వనికి , స్థానిక ఎమ్మెల్యే కి చిత్త శుద్ధి ఉంటే కల్వకుర్తి నియోజకవర్గం లో అనుమతులు ఇచ్చి రద్దు చేసిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఉప్పల వెంకటేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో, ఆమనగల్ మున్సిపల్ అధ్యక్షులు పత్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ కుమార్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, వెంకటేష్,వరకుప్పల గణేష్, శంకర్,విక్రమ్, కిషోర్, నాగిళ్ల జగన్,జ్యోతయ్య, సొమ్ల, కటికల శేఖర్, దారమోని గణేష్,రమేష్ గౌడ్,శేఖర్,సతీష్,మహేష్ నేత,విమల, లలిత తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ యు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

**విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ నాయక్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పట్టణ కమిటీని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడిగా ఎన్ కార్తీక్ (హుస్నాబాద్ ఐ టి ఐ విద్యార్థి ప్రధాన కార్యదర్శిగా అనిల్ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థి ఉపాధ్యక్షుడిగా అరవింద్, సహాయ కార్యదర్శిగా విశాంత్, కమిటీ సభ్యులుగా ఆదిత్య శివ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సత్తయ్య కి పరామర్శ

**ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రేవెల్లి రాజు తండ్రి రేవల్లి సత్తయ్య అనారోగ్యంతో హైదరాబాదులోని నీలాద్రి బియన్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రేవెల్లి సత్తయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పురుషోత్తం చారి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు

**కార్యకర్తలకు ఉండగా నిలిచిన ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తనను నమ్ముకున్న కార్యకర్త విజేష్ నాయక్ ని ఆమనగల్ పోలీస్ లు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడని ఒక గిరిజన బిడ్డని అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆమనగల్ బిఆర్ఎస్ పార్టీ ఆమనగల్ మున్సిపల్ అధ్యక్షులు పత్యా నాయక్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కార్యకర్తకు అండగా నిలిచిన తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా కేసులు పెట్టడం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఆమనగల్ మున్సిపల్ అధ్యక్షులు పత్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్,మాజీ ఎంపీటీసీ కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, వెంకటేష్,వరకుప్పల గణేష్, శంకర్,విక్రమ్, కిషోర్, నాగిళ్ల జగన్,జ్యోతయ్య, సొమ్ల, కటికల శేఖర్, దారమోని గణేష్,రమేష్ గౌడ్,శేఖర్,సతీష్,మహేష్ నేత,విమల, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- ఆర్జీ-3, జిఎం నరేంద్ర సుధాకరరావు**



**అగ్నిధార న్యూస్ రామగిరి :** సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలకు సంబంధించి తగిన ఏర్పాట్లను చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.మంగళవారం ఆయన సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించబడునని, ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట- పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ వేడుకల్లో హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వారితోపాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, ఎస్ ఈ చక్రవర్తి, సివిల్ ఈఈ మనోజ్ తదితరులు ఉన్నారు.

## లంబాడీ హక్కుల కోసం భేరి 26న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ సమ్మేళనం



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** లంబాడీల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 26న వనపర్తిలో "లంబాడీ భేరి" నిర్వహించనున్నారు. ఈ భేరికి లంబాడీలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ లంబాడీల రిజర్వేషన్లను తొలగించే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదని, ఇది సహించబోమని హెచ్చరించారు. ఆదివాసులతో తమ పోరాటం విరుద్ధం కాదని, కానీ ఎస్.టి. జాబితా నుండి లంబాడీలను తొలగించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.లంబాడీల అభివృద్ధి కోసం కేటాయించిన పలు సంక్షేమ పథకాలను గుర్తుచేసిన నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీల నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస్తోందని విమర్శించారు. లంబాడీల న్యాయమైన పోరాటానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.ఈ సన్నాహక సమావేశంలో జిల్లా ఎస్.టి. సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, మాజీ ఎం.పి.పి. కృష్ణా నాయక్, జాత్రు నాయక్, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోపాల్ నాయక్, పీన్యా నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, రాజ్‌కుమార్ నాయక్, గోవిందు నాయక్, పెద్దమందడి కృష్ణా నాయక్, శక్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పశు వైద్యశాల






**– బిక్కు బిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది**

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని నియోజక వర్గ కేంద్రంలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితిలో ఉంది. మంథని మండల కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాల రైతులు రోగగ్రస్తమైన పశు వులను వైద్య చికిత్స నిమిత్తం ఇక్కడికి తీసుకు వస్తారు. పశు వులకు వైద్య సేవలు అందించే సిబ్బంది పైకప్పు ఎప్పుడు పైన పడుతుందోనని భయం భయంగా విధులు నిర్వర్తిస్తున్నారు. సంచార పశు వైద్యశాల సిబ్బంది కూడా ఇక్కడి నుండే విధులు నిర్వర్తిస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో కూలడానికి సిద్ధంగా ఉన్న భవనంలోనే సిబ్బంది కాలం వెల్లదీస్తున్నారు. ఇప్పటికైనా నూతన భవనం మంజూరు చేసి నిధులు విడుదల చేసి కొత్త భవనం నిర్మించాలని సిబ్బంది, పశు పోషకులు

## ఘనంగా బహుజన బతుకమ్మ పోస్టర్ విడుదల చేసిన నాయకులు



అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్: ఈరోజు మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ పోస్టర్ విడుదల చేయడం జరిగింది సెప్టెంబర్ 30 తారీకు రోజు వెన్నచేడ్ గ్రామంలో ప్రోగ్రాం ఉంటుంది కాబట్టి మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు ప్రజలు తరలివచ్చి ప్రోగ్రాంను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి ఉమ్మడి గండీడ్ మండలం పిఎసిఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యానాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగల్ల భీమయ్య,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య సొసైటీ డైరెక్టర్ బాలస్వామి పరిగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దోమ రామచంద్రారెడ్డి, సుదర్శన్ రావు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య గండీడ్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, సీనియర్ నాయకులు దిగంబర్ రావ్, చెంచు అంజిలయ్య,హనుమయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కులమార్పిడి చేసి బిసి విద్యార్థుల గొంతు కొయ్యొద్దు



**అగ్నిధార న్యూస్ మహమ్మాదాబాద్/ గండీడ్:** మంగళవారం నాడు బీసీ విద్యార్థి సంఘం నాయకులు మహమ్మాదాబాద్ ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి కీ వినతిపత్రం. జీవో కాపీలు అందజేశారు అనంతరం విద్యార్థి సంఘం అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ మండలం లో కులమార్పిడిలు జరుగుతున్నాయి బీసీ జాబితా లో లేని కురువ. కులాన్ని కురుబ గా. కులమార్పిడి చెసి బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు ఒకవైపు వారికీ ఎస్సీ జాబితా నెం 30 లో ఉండగా బలంతా కుల మార్పిడి చేస్తూ బీసీ ల్లో కలుపుతున్నారు ఇది ఎక్కడి రాజ్యాంగం అని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమలు చెప్పడతం అని అన్నారు.బీజేపీ మండల అధ్యక్షులు మూస నరసింహ మాట్లాడుతూ ఎవరంటే వాళ్ళని బీసీ జాబితాలో చేర్చడానికి బీసీలు ఏమన్నా దర్మసాత్రం నడుపుతున్నారా అని అన్నారు. ఇప్పటికే విద్య. ఉపాధి అవకాశాలు చాలా కూల్ పోయాం అని అన్నారు ఈ కార్యక్రమం లోవిద్యార్థి నాయకులు దోమ వెంకటేష్, మాజీ సర్పంచ్, బోయిని కిష్టయ్య,ముస నరసింహ, గుల్ల శ్రీనివాస్,దస్తాయ్య ముదిరాజ్,బీసీ సంఘం మండల అధ్యక్షులు వేణు గౌడ్,యాదగిరి, గోపాల్,సత్యం,ఆంజనేయులు, మరియూ వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

# అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు

**: సిపిఐ**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా::** అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు దేశాన్ని ఏలటం రైతుల దురదృష్టకరమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. ఆదివారం జిల్లాలో యూరియా కొరతకు నిరసనగా వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతుకు యూరియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో రమేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం అధ్యక్షతన జరిగిన సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. తెలంగాణ అడిగిన యూరియా ఇచ్చి ఉంటే రైతులకుఇన్ని కష్టాలు వచ్చేవి కావన్నారు. వరి పంటకు రెండో విడత యూరియా వేసే సమయం దాటి పోతోందన్నారు. సకాలంలో వేయకపోతే దిగుబడి తగ్గుతుందన్నారు.. రైతులు ఉచితంగా యూరియా ఇమ్మనటం లేదనిడబ్బులు పట్టుకొని క్యూలో ఉదయం నుంచి రాత్రి వరకు నిలబడ్డా ఇవ్వకపోవడం కేంద్రపాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. సుమారు 45 రోజుల నుంచి పిఎసిఎస్ లు, ప్రైవేట్ డీలర్ల వద్ద బస్తా యూరియా కోసం క్యూ లైన్ లో పనులు వదులుకొని తిండి తిప్పలు లేకుండా పంపిణీ కేంద్రాల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. కేంద్రం తెలంగాణ జిల్లాలో గణపురం గోపాల్పేట అమరచింత ఆత్మకూరు పానగల్లు అన్నిచోట్ల రైతులు రోడ్ ఎక్కుతున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. టోకెన్లు ఇచ్చిన 15 రోజులకు కూడా యూరియా ఇవ్వటం లేదన్నారు. ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని చెప్పడం తప్ప యూరియా పూర్తిస్థాయిలో రైతులకు అందించింది




లేదన్నారు. యూరియా కొరత తీర్చకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జే. చంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఎన్ఎఫ్ఐడబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, వంశీ, జ్యోతి, సుప్రియ, బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో 16 పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** 2025-26 విద్యా సంవత్సరానికి వనపర్తి జిల్లాలోని 16 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ పాఠశాలల్లో తాత్కాలికంగా ఈ విద్యా సంవత్సరం చివరి వరకు ఒక ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టుల కోసం మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు.

**అర్హతలు:**

ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ పాస్,
ఆయా పోస్టుకు 7వ తరగతి పాస్ కావాలి.

**జీతభత్యాలు:**

ఇన్స్ట్రక్టర్ 8,000 నెలకు
ఆయా 6,000 నెలకు

ఎంపిక స్థానికత, మెరిట్ ఆధారంగా జరుగుతుంది. దరఖాస్తులు సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 4 వరకు సాయంత్రం 5 గంటలలోగా సంబంధిత మండల విద్యాధికారి కార్యాలయాల్లో సమర్పించాలి. ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా జత చేయాలని అధికారులు తెలిపారు.

## బాల త్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ





**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ లోని సింగీతం గ్రామంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు దుర్గమ్మ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అర్చకులు లలితా సహస్ర పారాయణ చేశారు కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

## మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన

### రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన నడుస్తోందని మల్లేశ్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో క్యామ మల్లేశ్ మీడియాతో మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలు పరిపాలన చేస్తేనే ప్రభుత్వం ఉంటుంది. రాష్ట్రంలో స్థానికసంస్థల గడువు ముగిసినా ఎన్నికలు పెట్టలేదు. అడవిబిడ్డ సీతక్క పంచాయతీ రాజ్ శాఖామంత్రిగా ఉన్నారు. 20 నెలలు నుంచి ఎన్నికలు పెట్టలేని అసమర్థ స్థితిలో సీతక్క ఉన్నారు. మంత్రి పదవికి సీతక్క రాజీనామా చేయాలి అని మల్లేశ్ డిమాండ్ చేశారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవీకాలం ముగిసింది. ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి సామంతరాజులను నియమిస్తారా. ప్రభుత్వంలో అసమర్థ మంత్రులుగా ఉండి ఏం చేస్తారు?? గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం, దాచుకోవడానికి పరిమితం అయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలకు ప్రోటోకాల్ ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు అని క్యామ మల్లేశ్ హెచ్చరించారు.తుమ్మల నాగేశ్వరరావు క్యాబినెట్‌లో సీనియర్ మంత్రి. నలుగురు ముఖ్యమంత్రుల దగ్గర మంత్రిగా తుమ్మల వున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఒక్క బీజేపీలోనే చేరలేదు. సహకార సంఘాలకు ఆరు నెలల పదవీకాలం పొడిగించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో ఛైర్మన్‌ను రద్దు చేసి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తుమ్మల నాగేశ్వరరావుకు మేము సలహాలు ఇచ్చే స్థితిలో లేము. హైకోర్టుకు వెళ్తే పాతవారిని చైర్మన్లుగా కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. నిజంగా మీరు మొగోళ్ళు అయితే ఎన్నికలు పెట్టండి. క్యాబినెట్‌లో ఉన్న కొంతమంది మంత్రులు నాకు తెలియదు అని మల్లేశ్ ఎద్దేవా చేశారు.సర్పంచుల్లో 51.5 శాతం బీసీలు వున్నారు. ఎంపీటీల్లో 50.5 శాతం బీసీలు వున్నారు. రిజర్వేషన్ల పేరుతో ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి తప్పించుకుంటున్నారు. ఓడిపోతామనే భయంతో ఎన్నికలు పెట్టడం లేదు. ఎన్నికలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల తీర్పు కోరాలి అని క్యామ మల్లేశ్ సూచించారు.

## యువకుడితో గడిపి..అంతలోనే...

**హైదరాబాద్ :** వివాహేతర సంబంధాలు ప్రాణాలు తీస్తున్నాయి. కుటుంబాలను రోడ్డుకు ఈడ్చుతాయి. కొన్నిసార్లు హత్యలకు సైతం వెనుకాడటం లేదు. యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ అనుకోకుండా ఆత్మహత్య చేసుకుంది. వివాహిత ఉరేసుకుంటున్నది తన ఇంట్లో కావడంతో చుట్టుపక్కల వారిని సాయం అడగలేకపోయాడు. జాప్యం జరగడంతో వివాహిత ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్ లోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 21న జరిగింది.నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా రెడ్యాలకి చెందిన 38 ఏళ్ల మహిళకు వివాహమై, ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె ఇంటి సమీపంలోని నాగోలులోని అంధుల కాలనీలో బానోత్ అనిల్ నాయక్ (24)తో ఆమెకు పరిచయం ఉంది. ఈ నెల 20న మహిళ తన మూడేళ్ల కుమారుడిని ఆసుపత్రికి తీసుకెళున్నానని చెప్పి అనిల్ వద్దకు వెళ్లి గడిపింది. మరుసటి రోజు, అంటే సెప్టెంబర్ 21 రాత్రి వరకు అనిల్, వివాహిత కలిసే ఉన్నారు. రాత్రి అనిల్ కూరగాయలు తెచ్చేందుకు బయటకు వెళ్లొచ్చాడు. ఇంటికి వచ్చి చూడగా బాత్రూమ్‌లోకి వెళ్లి వివాహిత గడియ పెట్టుకుంది. తలుపు తీయమని యువకుడు పదే పదే అడిగినా ఎలాంటి స్పందన రాలేదు. అతను వెంటిలేటర్ నుండి చూడగా హ్యాంగర్‌కు చీరతో ఉరేసుకుంటున్నట్లు గమనించాడు. తర్వాత, తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే వివాహిత చనిపోయి వేలాడుతూ ఉంది. ఇతరులను పిలిస్తే తమ రిలేషన్ బటయ పడుతుందని ఒక్కడే కాపాడే ప్రయత్నం చేయగా, ఆలస్యం కావడంతో మహిళ ప్రాణాలు దక్కలేదు. వివాహిత చనిపోయిందని తన ఇంట్లో కనుక భయంతో యువకుడు అనిల్ ఆత్మహత్య చేసుకోవాలని భావించాడు. ఈ క్రమంలో కత్తితో చేయి కోసుకున్నాడు. కానీ మృతురాలి మూడేళ్ల కుమారుడు ఏడుస్తూ కనిపించడంతో తన నిర్ణయం మార్చుకున్నాడు. వెంటనే చేతికి కట్టు కట్టుకుని పోలీస్ స్టేషన్ కు వెళ్లి జరిగింది చెప్పాడు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com